# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

గురువారం 10, అక్టోబర్ 2024 16 పేజీలు


## ఘనంగా బతుకమ్మ వేడుకలు

2లో...



జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త: జగిత్యాల పురపాలక సంఘం చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ ఆధ్వర్యంలో వైభవంగా బతుకమ్మ వేడుకలు బుధవారం పాత బస్టాండ్ మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు.

## కరీంనగర్ ఎన్‌పిడిసిఎల్ ఆఫీస్‌లో

# చండీ హోమం

### "విధులకు డుమ్మకొట్టి విద్యుత్‌శాఖ ఎస్ఈ చండీ హోమం"



2లో..

సిఎండి ఆదేశాలు సైతం బేఖాతర్

ప్రభుత్వ ఆదేశాలు ఎస్ఈకి వర్తించవా

ఉద్యోగుల దగ్గర నుంచి డబ్బులు వసూలు చేసి హోమం

కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త: అది ఓ ప్రభుత్వ సర్కిల్ కార్యాలయం.. అందులో పెద్ద సార్ ఏం చెబితే అదే వేదం..ఏండ్లు గడుస్తున్న ఒకే చోట పనిచేస్తాడు.. ఏదో సాకు చెప్పి ఉన్నతాధికారులను సైతం బురిడీ కొట్టించడంలో ఆయనకు ఆయనే దిట్ట...మరి అటువంటి అధికారిపై ఎన్నో అనుమానాలు, ఫిర్యాదులు వాటిని బయటకు రాకుండా తొక్కిపడేస్తాడు...తన సామాజిక వర్గానికి సంబంధించిన వారికే కార్యాలయంలో పెద్ద పీట వేస్తారు అనే ఆరోపణలు సైతం ఉన్నాయి.అన్ని విషయాల్లో ఆయనే చక్రం తిప్పుతారు. ఆయన అనుకుంటే రూల్స్ పాటించకున్న ఏ పని అయినా ఇట్టే అయిపోతుంది. తాను అనుకోకపోతే అన్ని రూల్స్ సక్రమంగా ఉన్నప్పటికి ఏ పనులు జరగవు...అంతలా ఆయన ఆఫీస్‌లో చక్రం తిప్పుతారు, ఎందుకంటే పెద్ద సార్ ఆయనే కాబట్టి.... తెలంగాణ నార్తన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ సర్కిల్ కార్యాలయం కరీంనగర్ ఎస్ఈ వడ్లకొండ గంగాధర్ ఏం చెబితే అదే వేదం.. రూల్స్ విరుద్దం అయినప్పటికీ ఆయన అవును అంటే ఏ పనైనా జరుగుతుంది, కాదు అంటే రూల్స్ పాటించిన ఆ పని జరగదు. సుమారు నాలుగు సంవత్సరాలుగా కరీంనగర్ సర్కిల్ ఎస్ఈగా గంగాధర్ విధులు నిర్వహిస్తున్నారు.

## పొగాకు వాడకాన్ని నివారించేందుకు చర్యలు

జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

జిల్లాలో మైనర్లకు పొగాకు అమ్మకుండా పటిష్ట చర్యలు



2లో...

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త: జిల్లాలో పొగాకు వాడకం నివారించేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం సమీకృత కార్యాలయంలో పొగాకు వాడకం నివారణకు తీసుకోవాల్సిన చర్యలై జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీక్ష సమావేశం నిర్వహించారు.

## డ్రాగన్ ఫ్రూట్ సేద్యంలో విశ్రాంత ఉపాధ్యాయుడు



8లో...

- సేంద్రియ ఎరువులతో సాగు
- లాభాల బాటలో రైతు
- డ్రాగన్ మొక్క జీవితకాలం 30 సంవత్సరాలు
- మెళుకువలతో సేద్యం చేస్తున్న కల్లెం సుభాష్ రెడ్డి
- మార్కెట్‌లో మంచి గిట్టుబాటు ధర

చొప్పదండి ప్రభాతవార్త: చొప్పదండి పట్టణానికి చెందిన ఒక విశ్రాంత ఉపాధ్యాయుడు వ్యవసాయంపై మక్కువ చూపుతూ డ్రాగన్ ఫ్రూట్‌ను సేద్యం చేస్తున్నారు.

# కరీంనగర్ ఎన్‌పిడిసిఎల్ ఆఫీస్‌లో చండీ హోమం





**మొదటి పేజి తరువాయి...**

సుమారు నాలుగు సంవత్సరాలుగా కరీంనగర్ సర్కిల్ ఎస్ఈగా గంగాధర్ విధులు నిర్వహిస్తున్నారు. అప్పటినుండి నేటి వరకు ఆయన కనుసన్నల్లో అన్ని పనులు జరిగిపోతుండటం "షరా మాములే". కరీంనగర్ ఎన్‌పిడిసిఎల్ సర్కిల్ కార్యాలయంలో గత సంవత్సరం చండీ హోమం నిర్వహించారు. అది ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధం.. ఎందుకంటే ఏ మతానికి సంబంధించిన కార్యకలాపాలు ప్రభుత్వ కార్యాలయాల్లో జరగదు అన్ని ప్రభుత్వ ఉత్తర్వులు స్పష్టంగా తెలియజేస్తున్నాయి. అదే మాదిరిగా బుధవారం కూడా సర్కిల్ కార్యాలయం మీటింగ్ హాల్‌లో చండీ యాగం, హోమం నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఇటువంటి కార్యకలాపాలు నిర్వహించకూడదు అని తెలిసినప్పటికీ నన్ను ఎవరూ ఏమంటారు,తనకు మాత్రం రూల్స్ వర్తించవు అనుకున్నారో ఏమో కానీ యాగం నిర్వహించారు.

**ఉద్యోగుల నుంచి ఎస్ఈ డబ్బులు వసూలు చేసి హోమం...** ఉద్యోగుల దగ్గర నుంచి డబ్బులు వసూలు చేసి మరీ చండీ యాగం, హోమం నిర్వహించడం ఎస్ఈ అధికార దర్పానికి నిదర్శనంగా నిలుస్తుంది.ఎస్ఈకి రాజకీయ నాయకుల అండదండలు పుష్కలంగా ఉన్నాయి. ఆయనను కాపాడేందుకు వారు కూడా అవసరమైతే ఉన్నతాధికారులకు ఫోన్ చేస్తారు,అనే ధీమా ఎస్ఈలో ఎక్కువ.అందుకే అధికారంలో ఉన్నా ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు అడుగులకు మడుగులు బత్తడంలో ఆయన దిట్టా.. ఆయన పనిచేస్తున్న సంస్థలో ఉన్నత అధికారులను మంచిక చేసుకొని, ఆయనపై ఎటువంటి అనుమానం రాకుండా చేసుకుంటారు. సిఎండి తనకి దగ్గర అని చేప్తూ, ఉద్యోగులు ఏం కంప్లైట్ చేసిన ఏం కాదని బెదిరిస్తూ ఉంటారు అని ఉద్యోగులు బాహాటంగానే చర్చించుకుంటున్నారు. ఈ మధ్య కాలంలో ఉద్యోగుల ప్రమోషన్స్, బదిలీల ప్రక్రియకు ప్రభుత్వ స్వీకారం చుట్టిన విషయం తెలిసిందే.. అయితే మంగళవారం కరీంనగర్ ఎస్ఈ కార్యాలయానికి ఉద్యోగులను , సిబ్బంధిని పిలిపించుకొని యాగానికి డబ్బులు ఇవ్వాలని అడగడంతో అసలే బదిలీల సమయం కావడంతో ఉద్యోగులు పోటీపడి మరి డబ్బులు చండీ యాగానికి సంబంధించి ఎస్ఈకి అందజేసినట్లు సమాచారం.

**ప్రభుత్వ నిబంధనలు భేఖాతర్...** విద్యుత్ శాఖ ఉద్యోగుల్లో అన్ని మతాలకు చెందిన వారు ఉంటారు. కానీ కేవలం హిందూ మత పండుగలు మాత్రమే నిర్వహిస్తూ ముస్లిం, క్రిష్టియన్ పండుగలను మాత్రం నిర్వహించక పోవడం ఏమిటి అనే విభిన్న వాదనలు సైతం వినిపిస్తున్నాయి. ప్రభుత్వ నిబంధనల మేరుకు ఎటువంటి మత పరమైన కార్యక్రమాలు ప్రభుత్వ కార్యాలయాల్లో నిర్వహించకుడదనే ఆదేశాలు ఉన్నప్పటికిని వాటిని ఎస్ఈ పాటించకపోవడం ఏమిటనే చర్చ కోనసాగుతుంది. ప్రభుత్వ నిబంధనలను ఎస్ఈకి వర్తించవు అన్నట్లుగా వ్యవహరించిన తీరు పలు విమర్శలకు తావిస్తోంది.

**సిఎండీ ఆధేశాలు పట్టించుకొని ఎస్ఈ గంగాధర్...** తెలంగాణ రాష్ట్ర ఎన్‌పిడిసిఎల్ సిఎండి ఇటివల కాలంలో బతుకమ్మ, దసరా సందర్భంగా విద్యుత్ సరఫరాకు ఎటువంటి అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ శాఖ ఉద్యోగులను ఆధేశించిన విషయం తెలిసిందే.. అయితే ఆ ఆదేశాలు సైతం ఎన్‌పిడిసీఎల్ కరీంనగర్ సర్కిల్ కార్యాలయం ఎస్ఈ గంగాధర తుంగలో తొక్కారనే చెప్పవచ్చు. ఈ చండీ యాగంలో ఎస్ఈ ఆదేశాల మేరకు విద్యుత్ శాఖకు చెందిన డిఈలు, ఎడీలు, ఎఈలు, ఎస్ఈలు, లైన్ ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది, ఇతర ఉద్యోగులు బుధవారం రోజు విధులకు డూమ్మ కొట్టి మరి యాగం, హోమంలో పాల్గొనడం విశేషం. ఒక్క రోజు విధులు నిర్వహించకుండా ప్రభుత్వం నుండి ప్రజల సోమ్ము జీతంగా ఏలా తీసుకుంటారో ఎస్ఈ గంగాధర్‌కే తెలియాలి మరీ. ఈ విషయంపై సిఎండి దృష్టి సారించి అధికారులను పనిచేయకుండా యాగం, హోమంలో పాల్గొనాలని నోటీ మాటాతో ఆధేశాలు జారీ చేసిన ఎస్ఈపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. ఈ విషయంపై వివరణ కొరెందుకు ఎస్ఈ గంగాధర్‌ను ఫోన్‌లో సంప్రదించేందుకు ప్రయత్నించగా ఆయన స్పందించలేదు. కరీంనగర్ ఎన్‌పిడిసిఎల్ సర్కిల్ కార్యాలయంలో జరిగిన చండీ యాగం,హోమం, ఇతర విషయాలన్నిటిపై పూర్తి విచారణ ఉన్నతాధికారులు చేపడితే మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ ఎన్‌పిడిసిఎల్ సిఎండి స్పందించి వెంటనే విచారణకు ఆదేశించినట్లైతే నిజానిజాలు బయటకు వస్తాయనే చర్చ జిల్లాలో కొనసాగుతోంది. ఇకా ఈ విషయంపై ప్రభుత్వం,తెలంగాణ ఎన్‌పిడిసిఎల్ సిఎండి ఏవిదంగా స్పంధిస్తారో వేచి చూడల్సిందే.





# పొగాకు వాడకాన్ని నివారించేందుకు చర్యలు

**మొదటి పేజి తరువాయి...**



బుధవారం సమీకృత కార్యాలయంలో పొగాకు వాడకం నివారణకు తీసుకొవాల్సిన చర్యలై జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందంర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యువకులలో పొగాకు వాడకం నివారించేందుకు జాతీయ పొగాకు ఫ్రీ యూత్ క్యాంపెంయిన్ 2.0కార్యక్రమాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలని అన్నారు. యువతలోకి నినాదాన్ని బలంగా తీసుకొని వెళ్లాలని కలెక్టర్ తెలిపారు. సామాజిక మాద్యమాలలో పొగాకు వాడకం వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ ఫోటోలు, వీడియోలు అప్ లోడ్ చేయాలని టిఎస్ఎస్ కళాకారుల ద్వారా కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.జిల్లాలో ప్రతి ప్రభుత్వ ప్రవేటు పాఠశాల కళాశాలలో పొగాకు వాడకం వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ బ్యానర్లు,పోస్టర్లు ఏర్పాటు చేయాలని విద్యార్ధులకు అవగాహన కల్పించాలని అన్నారు. పొగాకు ఉత్పత్తుల చట్ట ప్రకారం స్కూల్ కాలేజి అవరణ నుంచి 100 మీటర్ల వరకు ఉత్పత్తులను అమ్మరాదని,విద్యా సంస్థల 100 మీటర్లు పరిధిలో పాన్ షాపులను మూసివేయాలని అన్నారు.రద్దీగి ఉండే ప్రదేశాలలో పొగ త్రాగరాదు అని బోర్డులు ఏర్పాట్లు చేయాలని అన్నారు. పొగాకు వాడకం వల్ల కలిగే నష్టలను వివరించేందుకు అవసరమైన ఐఈసి మెటిరియల్ సిద్దం చేయాలని అన్నారను. స్వచ్ఛంద సంస్థలు మహిళలు యువతను రైతులను భాగస్వామ్యం చేస్తు గ్రామాలలో గ్రామ సభ నిర్వహించి పొగాకు వాడకం వల్ల కలిగే నష్టాలను వివరించాలని అన్నారు. పొగాకు ఉత్పత్తుల చట్టం 2003 సెక్షన్ ప్రకారం బహిరంగ ప్రదేశాలలో కార్యాలయాలలో పొగాకు త్రాగడం నేరమని అన్నారు. ఈ సమావేశంలో వైద్యఆరోగ్య శాఖ అధికారి వసంత్ రావు, డిపిఆర్‌వో శ్రీదర్, మోహన్, లేబర్ ఆపీసర్ నజీర్, పుడ్ స్టేపి అదికారి అనుష, డ్రగ్ ఇన్స్పెక్టర్ భవాని, శైలజ, ప్రభుత్వ జూనియర్ కాళాశాల ప్రిన్సిపల్ విజయ, రఘునందన్, సంబందిత అధికారులు పాల్గొన్నారు.



# ఘనంగా బతుకమ్మ వేడుకలు

**మొదటి పేజి తరువాయి...**

కొత్త బస్టాండ్ నుండి మహిళలు డిజె సౌండ్ తో బతుకమ్మ పాటలు పాడుతూ అంగడి బజార్ తాసిల్ చౌరస్తా పాత బస్టాండ్ చేరుకొని బతుకమ్మ పాటలతో మహా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య వైస్ చైర్మన్ గోల్ శ్రీనివాస్ కౌన్సిలర్లు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సెక్యూరిటి ఆఫీసర్ బదిలీ

## బదిలీ రద్దు కోసం సదరు అధికారి తీవ్ర ప్రయత్నాలు..

### బదిలీ వెనుక అనేక కారణాలు...?

**భూపాలపల్లి, అక్టోబర్09, ప్రభాతవార్త**

భూపాలపల్లి ఏరియా సింగరేణి సెక్యూరిటి ఆఫీసర్ రవిని శ్రీరాంపూర్ ఏరియాకు బదిలీ చేస్తూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. భూపాలపల్లి ఏరియాలో కొనసాగటం కోసం సదరు అధికారి తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. ఆయన బదిలీ వెనుక అనేక కారణాలు ఉన్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. అందిన కాడికి దండుకోవటంకు అలవాటు పడిన సదరు అధికారి విషయంలో సింగరేణి ఉన్నతాధికారులకు పిర్యాదులు అందటంతో విచారణకు ఆదేశాలు ఇవ్వగా విజిలెన్స్ విభాగం భూపాలపల్లి కోల్‌బెల్ట్ ప్రాంతంలో విచారణ చేపట్టింది. ఈ క్రమంలో అనేకమైన విషయాలు బయటపడినట్లు సమాచారం. భూపాలపల్లి ఏరియాలోని కేఎల్‌పిలో అండర్ మేనేజర్‌గా పనిచేస్తున్న సదరు అధికారి ఏరియా స్థాయి అధికారులను మచ్చిక చేసుకొని ఏరియా సెక్యూరిటి ఆఫీసర్‌గా పోస్టింగ్ చేపట్టారు. వాస్తవానికి సెక్యూరిటి ఆఫీసర్‌గా అండర్ మేనేజర్‌కు ఏ మాత్రం అర్హతలు లేనప్పటికి పలుకుబడిని ఉపయోగించుకొని పోస్టింగ్‌ను దక్కించుకున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. భూపాలపల్లి ఏరియాలో సెక్యూరిటి అధికారిగా పోస్టింగ్ తీసుకున్న అనంతరం పలు అవినీతి అక్రమాలకు పాల్పడినట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఏరియాలో 10కి పైగా పాత ఇనుప సామానుల దుకాణాలు ఉండగా వారి నుండి నెలకు రూ. 20 వేలకు పైగా వసూలు చేయటంతో పాటు ఆయా దుకాణాల నుండి ఇతర ప్రాంతాలకు లోడులను పంపించే క్రమంలో సింగరేణికి చెందిన స్క్రాఫ్‌తో పాటు ఇతర కేబుల్ తదితర ఇనుప సామాగ్రి తరలిస్తున్నా పట్టించుకోలేదనే అరోపణలు ఉన్నాయి. అంతే కాకుండా భూపాలపల్లి ఏరియాలోని గనులు, డిపార్ట్‌మెంట్‌ల వద్ద ఇసుక, బొగ్గు, స్క్రాప్ దొంగతనాలు అనేకం జరినప్పటికి అరికట్టకుండా ప్రేక్షక పాత్ర పోషించినట్లు, ప్రవేట్ సెక్యూరిటి గార్డుల నుండి మస్టర్ల పేరుతో దండుకున్నట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ మేరకు విజిలెన్స్ విభాగంకు చెందిన అధికారులు విచారణ జరిపి ఉన్నతాధికారులకు నివేదిక ఇవ్వటంతో గతంలో పనిచేసిన అండర్ మేనేజర్‌గా కొనసాగిస్తూ శ్రీరాంపూర్ ఏరియాలోని ఓసీపి 02కు బదిలీ చేశారు. కాగా బదిలీని రద్దు చేసుకునేందుకు సదరు అధికారి అధికార పార్టీ ఎంఎల్ఎను కలసి భూపాలపల్లిలో కొనసాగటంకు సహకరించాలని కోరగా ఆ పార్టీ అనుబంద కార్మిక సంఘంకు చెందిన నాయకులు అడ్డుకున్నట్లు సమాచారం. కాగా సదరు అధికారి త్వరలో భూపాలపల్లి నుండి రిలీవ్ కానున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా ఈ విషయంలో జీఎం సయ్యద్ హబీభ్‌హుస్సేన్‌ను వివరణ కోరగా సెక్యూరిటి అధికారి రవిని బదిలీ చేస్తూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసిందని వెల్లడించారు. ఎందుకు చేశారనే విషయం తమ దృష్టికి రాలేదన్నారు.

# గంగమ్మ తల్లికి ప్రత్యేకపూజలు చేసిన ఎమ్మెల్యే

**దేవరుప్పుల, అక్టోబరు 9 ప్రభాతవార్త :**

దేవరుప్పుల మండలం సింగరాజుపల్లి గ్రామంలోని చెరువు కెనాల్ కాలువ ద్వారా నింపబడి మత్తిడి పోస్తున్న సందర్భంగా స్థానిక పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే హనుమాండ్ల యశస్వినిరెడ్డి సింగరాజుపల్లి చెరువు దగ్గర ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించి గంగమ్మ తల్లికి హారతిపట్టి పూలను సమర్పించారు. అనంతరం బంజర గ్రామం మీదుగా వెళ్లుతున్న కెనాల్ కాలువలో నీటిని పరిశీలించి నీటి ఫ్లోను పెంచాలని, మండలంలోని అన్ని గ్రామాల చెరువులను త్వరగా నింపాలని అధికారులకు ఆదేశించారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నల్లశ్రీరామ్, జిల్లా నాయకులు మండల నాయకులు యూత్‌నాయకులు, సోషల్‌మీడియా కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# పండుగల నిర్వహణ కోసం అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలి

**ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

ధర్మపురి,ప్రభాతవార్త :



సద్దుల బతుకమ్మ దసరా పండుగల నిర్వహణ కోసం అవసరమైన ఏర్పాట్లను చేపట్టాలని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ బుధవారం సంబంధిత అధికారులను ఆదేశించారు. ధర్మపురి క్షేత్రంలో గురువారం సద్దుల బతుకమ్మ, శనివారం దసరా పండుగను వేడుకలను నిర్వహిస్తుండగా లక్ష్మణ్‌కుమార్ గోదావరి తీర ప్రాంతాన్ని షమీ పూజ నిర్వహించే జంబి గద్దెను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగ వేడుకల్లో ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. గోదావరి తీరప్రాంతంలో విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన వెంట మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తమ్మ, తహశీల్దార్ కృష్ణచైతన్య, దేవస్థానం ఈవో శ్రీనివాస్, మున్సిపల్ కమీషనర్ గంగాధర్, ఎస్సై మహేష్, కాంగ్రెస్‌పార్టీ నాయకులు సంగనబట్ల దినేష్, చిలుముల లక్ష్మణ్, చీపిరిశెట్టి రాజేష్, రఫీయొద్దిన్, సీపతి సత్యనారాయణ, ఒజ్జల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# మీడియా పేరుతో అక్రమాలకు పాల్పడుతున్న యూసుబ్ అనే వ్యక్తి అరెస్టు

**- రిమాండ్ కు తరలింపు**

**- వివరాలు వెల్లడించిన వేములవాడ ఏఎస్‌పి శేషాద్రిని రెడ్డి**

**వేములవాడ టౌన్, ప్రభాత వార్త:**

అక్రిడేషన్ కార్డ్స్ ఇప్పించి ప్రభుత్వం ద్వారా వచ్చే డబుల్ బెడ్ రూమ్స్, ఫ్లాట్స్ ఇప్పిస్తా అంటూ మోసాలు చేస్తున్న ఎండి. యూసుబ్ అనే వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు వేములవాడ ఏఎస్‌పి శేషాద్రిని రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఏఎస్‌పి మాట్లాడుతూ.... వేములవాడ పట్టణం రుద్రవరం గ్రామం ఆర్ అండ్ ఆర్ కాలనీ కి చెందిన ఎండి. యూసుబ్ తండ్రి ఇస్మాయిల్ అనే వ్యక్తి గత కొన్ని సంవత్సరాల నుండి నేషనల్ ఎలక్ట్రానిక్ మీడియా రంగంలో విలేఖరిగా పనిచేస్తున్నానని, మల్యాల గ్రామానికి చెందిన రొండి చంద్రయ్య అను వ్యక్తికి అదే రంగంలో పనిచేస్తున్న చొక్కాల వనజ, పీసరి శ్రీనివాస్ ల ద్వారా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా రంగంలో విలేఖరిగా చేర్పించి



అక్రిడేషన్ కార్డులు ఇప్పించి తద్వారా ప్రభుత్వం నుంచి వచ్చే బెనిఫిట్స్ పొందవచ్చునని, డబుల్ బెడ్ రూమ్ లు ఇప్పిస్తానని ఆశ చూపి, అతని దగ్గర నుండి డబ్బులు వసూలు చేసి మోసం చేశారని, అదే విధంగా రామన్నపేట గ్రామానికి చెందిన ఆరుట్ల ఆది మల్లయ్య కు కూడా అసైన్డ్ భూమి ఇస్తానని డబ్బులు వసూలు చేశారని తెలిపారు. ఈ ఫిర్యాదు పై చందుర్తి పోలీస్ స్టేషన్ లో కేసు కాగా గతంలో చొక్కాల వనజ, కీసర శ్రీనివాస్ లను అరెస్టు చేసి రిమాండ్ తరలించడం జరిగిందని, అప్పటి నుండి తప్పించుకోని తిరుగుతున్న ఎండి. యూసుబ్ ను అదుపులోకి తీసుకోని జ్యూడిషియల్ రిమాండ్ కి తరలించడం జరిగిందని వేములవాడ ఏఎస్‌పి శేషాద్రిని రెడ్డి తెలిపారు.

## నేరాలు-దారుణాలు

# దుద్దెనపల్లి లో దారుణ హత్య

**- తమ్ముడిని చంపిన అన్న**

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాత వార్త:**



కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం దుద్దెనపల్లిలో దారుణం చోటు చేసుకుంది. మద్యం మత్తులో సొంత తమ్ముడు చంద్రయ్య (31) ని అన్న కుమారస్వామి చంపాడు. గ్రామానికి చెందిన కుందేళ్ళ ప్రేమలత రాజయ్య అనే దంపతులకు కుమారస్వామి, చంద్రయ్య అనే ఇద్దరు కుమారులు ఉన్నారు. తండ్రి రాజయ్య పనుల కోసం సుమారు ఐదేండ్ల క్రితం దుబాయ్ కి వెళ్ళాడు. వీరు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. అయితే కుమారస్వామి, చంద్రయ్య లకు మధ్య గత కొంత కాలంగా గొడవలు జరుగుతున్నాయి. మంగళవారం చంద్రయ్య మద్యం సేవించి అన్న కుమారస్వామితో గొడవకు దిగాడు. ఈ క్రమంలో ఇద్దరి మధ్య మాట మాట పెరిగింది. వీరిద్దరిని ఆపేందుకు తల్లి ప్రయత్నించింది. ఆవేశంలో కుమారస్వామి అక్కడే ఉన్న ఇనుప రాడ్ తో చంద్రయ్య పై విచక్షణా రహితంగా దాడి చేశాడు. రక్తపు మడుగు లో పడి అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకోని పరిశీలించారు. గ్రామస్థులను పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇద్దరు సోదరుల మధ్య గత కొంత కాలంగా జరుగుతున్న గొడవలే ఈ హత్యకు కారణమని తెలుసుకున్నారు. సమాచారం అందుకున్న బంధువులు ఘటన స్థలానికి చేరుకున్నారు. మృత దేహాన్ని శవ పరీక్ష నిమిత్తం హుజురాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు ప్రారంభించారు.

# తాడిచెట్టు పై నుండి గీత కార్మికులకి తీవ్ర గాయాలు

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**



జమ్మికుంట మండలంలోని మాచనపల్లి గ్రామానికి చెందిన బండి రవి వృత్తి రీత్యా గీత కార్మికుడు. రోజువారి వృత్తిలో భాగంగా ఎడ్లపల్లి గ్రామంలో మంగళవారం సాయంత్రం తాడి చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు మోకుజారి తాటిచెట్టు పై నుండి కింద పడగా స్థానికులు గమనించి వెంటనే జమ్మికుంట పట్టణంలోని ప్రైవేట్ హాస్పటల్ కి తరలించారు. రమేష్ ను పరీక్షించిన వైద్యులు ఎడమ కాలు విరిగిందని, ఆపరేషన్ చేయాలని చెపారని తెలిపారు. నిరుపేద కుటుంబానికి చెందిన బండి రమేష్ ను ఆదుకోవాలని గౌడ సంఘం నాయకులు పూదరి శ్రీనివాస్, చంద్రమౌళి తదితరులు ప్రభుత్వాన్ని కోరారు.

# మద్యాన్ని, మత్తు పదార్థాలు డ్రగ్స్‌ను నిర్మూలించాలి

**నర్సంపేట, అక్టోబర్ 9, ప్రభాతవార్త**

మధ్యాన్ని, మత్తు పదార్థాలను నిర్మూలించి దేశానికి వెన్నుముక అయినటు వంటి యువతను కాపాడాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగల రాగసుధ పిలుపునిచ్చారు. బతుకమ్మ సంబరాల్లో భాగంగా నర్సంపేట పట్టణంలోని కారల్‌మార్క్‌నగర్‌లో మహిళలు జరుపుకుంటున్న బతుకమ్మ ఉత్సవాలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ దేశ అభివృద్ధికి వెన్నుముకైనా యువత పాలకుల నిర్లక్ష్యంతో నిరుద్యోగ సమస్య పెను సవాలుగా మారి కుల మతాల మూఢ విశ్వాసాలు, మత్తు పదార్థాలు, సంఘ వ్యతిరేక కార్యకలాపాల, విష సంస్కృతిలో యువత తమ భవిష్యత్‌ను అందకారం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక వైపు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మధ్య రహిత, మత్తు పదర్థ రహజత దేశం, రాష్ట్రాలుగా చేస్తామన ప్రగల్బాలు పలుకుతూనే, వాటిని నిర్మూలించి యువతను కాపాడడంతో విఫలం చెందుతున్నారని, మరో వైపు అరచేతిలో సెల్‌ఫోన్‌లో అస్లీలాన్ని చూస్తు యువత పెడదోవ పడున్నారని మహిళలపై దాడులు, అత్యాచార ఘటనలను పెరిగిపోవడానికి ప్రధాన కారణం అశ్లీల వీడియోలు విచ్చలవిడిగా ప్రసారం చేయడం వల్లనే అని మధ్యం వల్ల మహిళల తాలి బొట్లు తెగి ఒంటి మహిళలుగా మిగులుతున్నాన్నారు. కార్యక్రమంలో గీత, నర్సమ్మ, సాంబ, భవాని, రమ్య, సరస్వతి, కాలనీవాసులు పాల్గొన్నారు.

# లింగన్నపేట వైన్స్‌లో చోరి

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**



గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామంలోని ఎల్లమ్మతల్లి వైన్స్‌లో మంగళవారం రాత్రి చోరి జరిగింది. ఎప్పటి లాగే రాత్రి 10గంటల సమయంలో వైన్స్ మూసివేసి ఇంటికి వెళ్లి తెల్లవారి వచ్చి చూసేసరికి వైన్స్‌షాప్ షటర్ తాళం పగులకొట్టి ఉండడంతో వైన్స్ నిర్వహకులు సాయికుమార్ బుధవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వైన్స్‌లోకి వెళ్లి పరిశీలించగా గుర్తుతెలియని వ్యక్తులు వైన్స్‌లోని రూ. 10వేల నగదు. ఒక సెల్‌ఫోన్, నాల్గు ఫుల్ బాటిల్స్‌లను ఎత్తుకెళ్లారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై శివకుమార్ సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

# కేరళలోని త్రివేండ్రలో బతుకమ్మ సంబరాలు

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :**



కేరళ త్రివేండ్రం అనంత పద్మనాభ స్వామి ఆలయంలో జగిత్యాల మేదిని లలిత కళాక్షేత్రం బొమ్మిడి నరేష్‌కుమార్ విద్యార్థినిలు కూచి పూడి నాట్య ప్రదర్శన ఇచ్చిన సందర్భంగా వారి మాతృమూర్తులు తెలంగాణ సంస్కృతి బతుకమ్మ ఆటను అనంత పద్మనాభ స్వామి ఆలయం ముందు ఆడి మన సంస్కృతిని ప్రదర్శించడం జరిగింది. ఆ ప్రాంతంలో ఉన్న భక్తులు చూసి ఆనందం వ్యక్తం చేసి అభినం దించారు. ఇందులో జంగిలి లాస్యసౌందర్య, లక్ష్మి, గౌతమి, అర్చన, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టు వద్ద అదుపు తప్పి చెట్టును ఢీకొన్న వ్యాన్

**మల్యాల, ప్రభాత వార్త:**



కరీంనగర్ - జగిత్యాల ప్రధాన మార్గంలోని కొండగట్టు పంచ ముఖ హనుమాన్ సమీపంలో బుధవారం ఉదయం కామారెడ్డి నుండి మంచిర్యాల వైపు ఫ్రీడమ్ ఆయిల్ లోడ్ తో వెళ్తున్న వ్యాన్ అదుపు తప్పి చెట్టును ఢీకొట్టింది. ఈ సంఘటనలో వ్యాన్ బోల్తా పడగా అందులో డ్రైవర్ క్యాబిన్ లో చిక్కుకు పోగా సమాచారం అందుకున్న మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ హుటాహుటిన రిస్క్ టీం తో బయలు దేరి డ్రైవర్ నరసింహులు ని వ్యాన్ క్యాబిన్ ని కట్టర్ తో తొలగించి అతి కష్టం మీద బయటకు తీశారు. స్వల్పంగా గాయపడ్డ డ్రైవర్ ను అంబులెన్స్‌లో జగిత్యాల ఆసుపత్రికి తరలించారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు

**మల్యాల, ప్రభాత వార్త:**

మల్యాల మండలం కొండగట్టు నుండి ముత్యంపేట కు వచ్చే దారిలో బుధవారం సాయంత్రం రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్న ప్రమాదంలో ముత్యంపేటకు చెందిన శ్రీనివాస్ తీవ్రంగా గాయపడ్డారు. ఇదే దారిలో వస్తున్న మల్యాల మాజీ ఎంపిపి దారం ఆదిరెడ్డి క్షతగాత్రున్ని వాహనంలో తరలించి అంబులెన్స్ సిబ్బందికి సమాచారం అందించగా వెంటనే మల్యాల అంబులెన్స్ సిబ్బంది జ్యోతి ఆధ్వర్యంలో జగిత్యాల ఆసుపత్రికి తరలించారు.

# గరుడ, చిలుక వాహనాలపై శ్రీవారు

**కోరుట్ల, ప్రభాతవార్త**

దసరా శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా పట్టణంలోని శ్రీవేంకటేశ్వరాలయంలో శ్రీవారు గరుడ వాహనం, అష్టలక్ష్మీ ఆలయంలో స్వామివారు చిలుక వాహనాలపై ఊరేగారు. ఈ సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు, యాగాలు నిర్వహించారు. అనంతరం నిర్వహిం చిన స్వామి వార్ల రథయాత్రకు మహిళ భక్తులు పుర వీధుల గుండా మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ అర్చకులు బీర్నంది నరసింహాచారి, ఈఓ విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ నర్సయ్య, ఆలయ నిర్వాహకులు ఎలిశెట్టి భూమారెడ్డి, అంజయ్యగౌడ్, గంగాధర్, వెంకటేశ్వర్‌రావు, మహేష్, వెంకట్రాములు, సురేష్ పాల్గొన్నారు.

# సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు ఏర్పాటు చేయాలి

## -ధర్మపరిరక్షణ జరగాలి -హిందూ సమాజం ఐక్యంగా ఉండాలి -మన దేవాలయాలు మనకే చెందాలి

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త





వేదాలకు, ఉపనిషత్తులకు సనాతన ధర్మానికి నిలయమైన భారతదేశం నేడు ధర్మ పరిరక్షణ కొరకు ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని సద్గురు మహాదేవ్ స్వామిజీ, విశోక తీర్థ స్వామిజీ, జగదీశ్వరానంద గిరి స్వామిజీలు అన్నారు. పట్టణంలో సనాతన హిందూ ధర్మపరిరక్షణ ఐక్యవేదిక ఆధ్వర్యంలో వెంకటేశ్వరాలయం నుండి కార్గిల్ చౌక్ మీదుగా కొత్త బస్టాండ్ వరకు ర్యాలీగా వెళ్లి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి, అక్కడి నుండి భారీ ర్యాలీతో ఆర్డీఓ కార్యాలయంలో సనాతన హిందూ ధర్మ పరిరక్షణ బోర్డు ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిరక్షణ కొరకు హిందువులంతా ఏకమై ఒకే తాటిపై వచ్చి గల్లీ నుండి ఢిల్లీ వరకు మన నినాదం చేరేలా శ్రమించాల్సిన అవసరం ఉందన్నారు. సనాతన హిందూ హైందవ సాంప్రదాయాలు హిందూ దేవాలయాలను హిందువులకు అప్పచెప్పాలని, దేవాలయాల హుండీ డబ్బులు హిందువులకే చెందాలని, హిందూ ధర్మాన్ని కాపాడడానికి సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. సనాతన ధర్మ పాటించడం ప్రతి హిందువు విద్యుక్త ధర్మ అందుకే మన సనాతన హిందూ ధర్మాన్ని పరిరక్షించాల్సిన కర్తవ్యం అందరిపైన ఉందని, కోరుట్ల పట్టణ సనాతన హిందూ ధర్మ పరిరక్షణ సమితి సభ్యులు అన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్, బీజేపీ ఓబీసీ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్, కౌన్సిలర్లు పెండెం గణేష్, అలేఖ్యమురళి, మోర్గాడ్ లక్ష్మీనారాయణ, టీటీడీ హిందూ ప్రచారకర్త మెంబర్ మంచాల జగన్, కోరుట్ల పట్టణ సనాతన హిందూ ధర్మ పరిరక్షణ సమితి కన్వీనర్, జనసేన జిల్లా నాయకులు ఉద్దాల రామారావు, హిందూవాహిని జిల్లా అధ్యక్షుడు కొండబత్తిని అమర్‌నాథ్, హిందూ వాహిని నాయకులు గట్ల ప్రకాశ్, బాలె మహేష్, గణేష్, వెంకటేష్, నవీన్, శ్రీనివాస్, మహేష్, సాయికృష్ణ, అనీల్, అభినవ్, విజయ్, సురేష్, శశి, జగదీష్, సంపత్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారికి పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

మేడిపల్లి, ప్రభాతవార్త



శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన దుర్గామాత అమ్మవారిని వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవీ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, పాడి పంటలతో, సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో అందరిపై చల్లని చూపు ఉండాలని కోరుతున్నానన్నారు. అనంతరం ఊరు చెరువు వద్ద నిర్వహించనున్న బతుకమ్మ పండగ ఏర్పాట్లను పరిశీలించారు. బతుకమ్మ పండుగ సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాటు చేయాలని ఎంపీడీఓ పద్మావతి, ఎంపీఓ నీరజ, కార్యదర్శి సంతోష్‌రావులకు సూచించారు. అనంతరం మండలంలోని దమ్మన్నపేట్ గ్రామంలోని అమ్మవారి సన్నిధిలో అక్షరాభ్యాస, పుస్తక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ఏనుగు రమేష్‌రెడ్డి, బీమారం అధ్యక్షుడు సింగిరెడ్డి నరేష్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు, నాయకులు నర్సారెడ్డి, శంకర్, నర్సయ్య, లాజర్, రాజేష్, జలేందర్‌రెడ్డి, వినోద్, గంగారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మీనర్సయ్య, రాజేందర్‌రెడ్డి, అనుదీప్, రమేష్, నవీన్, రామస్వామి, ప్రభాకర్, మధు, మధుకర్, సాయికుమార్, రాజేందర్ పాల్గొన్నారు.

### కథలాపూర్‌లో..

**కథలాపూర్** : దుర్గాదేవి నవరాత్రుల సందర్భంగా మండలంలోని గంబీర్‌పూర్, అంబారిపేట్ గ్రామాల్లో నిర్వహిస్తున్న దుర్గాదేవి శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు, అర్చకులు అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.

# ఎంపిడిఓ కార్యాలయంలో బతుకమ్మ సంబురాలు

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ వి.రామకృష్ణ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి చిహ్నమైన బతుకమ్మ పండుగను అనాధిగా మన పూర్వీకుల నుండి వస్తున్న సంప్రదాయకమైన పండుగ అన్నారు. భారతదేశంలో మరే ఇతర రాష్ట్రాల్లో చేపట్టిన బతుకమ్మ పండగను మన తెలంగాణలోనే ఘనంగా జరుపుకుంటామన్నారు. గునుక పూలు, తంగెడుపూలు, బంతి, చేమంతి వంటి వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చి, ఆడపడుచులంతా అత్తగారింటి నుండి అమ్మగారింటికి చేరుకొని 9రోజుల పాటూ బతుకమ్మ ఆటలాడుతారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ కృపాకర్, పంచాయితీ కార్యదర్శులు, ఐకేపీ సిబ్బంది, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణపై సీయం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామి నిలబెట్టుకోవాలి

కోరుట్ల, ప్రభాతవార్త



దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ఆగస్టు 1న ఎస్సీ, ఎస్టీ వర్గీకరణపై ఇచ్చిన సంచలనాత్మక తీర్పును గౌరవిస్తూ తెలంగాణ అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలంగాణలో వర్గీకరణ అమలు చేస్తామని ఇచ్చిన హామి నిలబెట్టుకోవాలని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ, అంబేద్కర్ సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు పేట భాస్కర్ అన్నారు. పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మాదిగ సంఘం అధ్యక్షుడు శనిగారపు రాజేష్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అమలు చేయకపోవడాన్ని నిరసిస్తున్నామని, ఎస్సీ వర్గీకరణ అన్ని ప్రభుత్వ రంగాలతో పాటూ డీఎస్సీలో సైతం వర్గీకరణ చేస్తామన్న ముఖ్యమంత్రి మాట నిలుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజయ్య, నర్సయ్య, గంగాధర్, రాజగంగారాం, మధు, సాయన్న, రాజేందర్, రవిదాస్, ప్రసాద్‌లు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

## శ్రీదుర్గామాత సేవా సమతి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పూజలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలోని 23వ వార్డు ఏసుకొని గుట్టలోని శ్రీదుర్గామాత సేవా సమతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ వేడుకల్లో కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించి, అభిషేకాలు చేపట్టారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మౌంట్ పతల్సు పర్వత అధిరోహణ

రాయికల్, ప్రభాతవార్త



హిమాచల్ ప్రదేశ్ మనాలిలోని 14600ఫీట్స్ కలిగిన మౌంట్ పతల్సు పర్వతాన్ని ఇంటర్నేషనల్ మౌంటేనీర్, గిన్నీస్ వరల్డ్ రికార్డ్ హోల్డర్, ఫిజికల్ డైరెక్టర్ దీకొండ శివరామకృష్ణ ఆధ్వర్యంలో శ్రీచైతన్య డిఫెన్స్ స్పోర్ట్స్ అకాడమీ నుండి మండలంలోని ఆలూర్‌కు చెందిన అన్నాచెల్లెలు లక్ష్యం మనిరాజ్, రిషితలు ఎస్ ఫర్ లైఫ్ సే నో టూ డ్రగ్స్ అనే థీమ్‌తో పర్వతాన్ని అధిరోహించడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సే నో టూ డ్రగ్స్ అనే నినాదాన్ని ఎంతో మంది యువతకు మాదక ద్రవ్యాల పట్ల అవగాహన అందించే దిశగా పర్వతాన్ని అధిరోహించడారు. పర్వతారోహనకు దాదాపు 12గంటల సమయం పట్టగా, శ్రీచైతన్య విద్యాసంస్థల అధినేత ముద్దసాని రమేష్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రాంరెడ్డి, భాస్కర్‌రావు, మాజీ ఎంపీటీసీ సురేందర్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

## బీజేపీ సభ్యత్వ నమోదు

కథలాపూర్, ప్రభాతవార్త

మండలంలోని దూలూర్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చ ఆధ్వర్యంలో బీజేపీ సభ్యత్వ నమోదు చేపట్టారు. ఈ సందర్భంగా కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు కొడిపెల్లి గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని అందరి సహకారంతో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చురుకుగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దయ లక్ష్మీనర్సయ్య, మండల కిసాన్ మోర్చా మండలాధ్యక్షుడు నరేళ్ల రవీందర్, బీజేపీ నాయకులు యం.రెడ్డి, రాజు, విజయ్, గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కాబోయే ప్రజా ప్రతినిధులకు కలిసొచ్చిన నవరాత్రులు

## కుటుంబ సమేతంగా పాల్గొంటున్న ఆశావాహులు

గొల్లపల్లి, ప్రభాతవార్త :





తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల పదవికాలం ముగిసి కొన్ని నెలలవుతుంది. రాష్ట్ర ప్రభుత్వం బిసి గణన పూర్తిచేసి స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలో ఎన్నికలపై ఆసక్తి ఉన్న మాజీ ప్రజాప్రతినిధులు, యువత గత కొద్ది రోజుల నుండే తమ యొక్క ప్రచారం ప్రారంభించారు. అందులో భాగంగా ఆశావాహులకు నవరాత్రులు కలిసొచ్చాయి. నవరాత్రుల్లో భాగంగా గత నెలలో ముగించుకున్న గణపతి నవరాత్రులు, ఈ నెలలో నిర్వహిస్తున్న దుర్గామాత నవరాత్రులను ఆశావాహులు వినియోగించుకుంటున్నారు. నవరాత్రి ఉత్స వాలలో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో హాజరవుతుండడం అలాగే తక్కువ సమయంలో ఎక్కువ మంది ప్రజలను కలిసే అవకాశం ఉండడంతో ఆశావాహులు గణపతి నవరాత్రి ఉత్స వాలలో భాగంగా మండపాల ఏర్పాటుతో పాటు గణపతి విగ్రహాల ప్రతిష్టలు, హోమం, అన్నదానాలలో యువకులతో ఉత్సా హంగా పాల్గొన్నారు. దసరా సందర్భంగా నిర్వహి స్తున్న దుర్గామాత నవరాత్రుల్లో ఆశావాహులు పోటీలు పడి విగ్రహాలు కొనివ్వడంతో గతంలో కంటే ఈసారి దుర్గామాతలు ఎక్కువగా ఉన్న ప్రతిష్టిం చారు. ఎక్కువగా ఉత్స వాలలో మహిళలు, యువతి, యువకులు పాల్గొం టుండగా వారిని కలుసుకుంటూ హోమాలు అన్నదానాలు అలాగే బతుకమ్మ పండుగలో పాల్గొనే మహిళలను పలకరిస్తున్నారు.

### ముగ్గురు పిల్లలున్న అర్హులే..

గతంలో స్థానిక సంస్థల ఎన్నికలకు పోటీచేసే అభ్యర్థికి గరి ష్టంగా ఇద్దరు పిల్లలు మాత్ర మే ఉండాలని అంతకంటే ఎక్కువ మంది పిల్లలు ఉన్నవారు అనర్హులు అవుతారని తీసుకువచ్చిన చట్టం 1994 మే నుంచి అమల్లోకి వచ్చింది. ఈ నేపథ్యంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల వేళ రాష్ట్ర ప్రభుత్వం వారికి శుభవార్త తెలిపింది. సర్పంచ్, స్థానికసంస్థల ఎన్నికల్లో ముగ్గురు పిల్లల నిబంధనలను ఎత్తివేసినట్లు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న వెల్లడించారు. ఇక నుంచి ఎంతమంది పిల్లలు ఉన్నా సర్పంచ్, ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల్లో పోటీ చేయవచ్చని చెప్పడంతో గత 30 సంవత్స రాలుగా స్థానిక సంస్థల ఎన్నికలలో అనర్హులుగా ఉన్నవారికి ఈసారి అవకాశాలు రావడంతో తమకు అవకాశం కల్పించాలని ప్రజల వద్దకు వెళ్తున్నారు.

### జనాలు ఏమనుకుంటున్నారు.....?

ఈసారి స్థానిక సంస్థల ఎన్నికల్లో నిలబడాలనుకుంటున్నాను ఎలా ఉంటుందని ప్రజలను తమకు తెలిసిన విధంగా ఆరా తీస్తు న్నారు. అనుకూల ప్రతి కూలత గురించి తమకు తెలిపిన వారిని అలాగే ఇతరులను అడుగుతూనే ఇంకా ఎవరెవరు నిలబడు తున్నారని, ఇప్పటికే పలు వురు పేర్లు వినబడుతు న్నాయని, వారిలో ఎవరికీ చాన్స్ ఉంటుందని సీక్రెట్‌గా పలువురు ఆశావాహులు సర్వే చేసుకుంటున్నారు. తనకు తెలిసినంత వరకు ప్రజల్లో తన పట్ల బ్యాడ్ ఇంప్రెషన్ అయితే ఏమీ లేదని, పైగా ప్రజల్లో మంచి గుర్తింపు ఉందన్న నమ్మకంతో పోటీ చేసేందుకు యువత ముందుకు వస్తున్నారు.

# కేరళలోని పద్మనాభా స్వామి దేవాలయంలో జగిత్యాల విద్యార్థుల నృత్య ప్రదర్శన

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :



కేరళలోని అనంత పద్మనాభ స్వామి (తిరువనంతపురం) దేవాలయంలో జరిగిన విజయదశమి బ్రహ్మోత్స వాలలో మన జగిత్యాలకు చెందిన మేదిని లలిత కళాక్షేత్రం విద్యార్థినిలు 12 మంది నృత్య ప్రదర్శన చేసి అలరించారు. ఈ కార్యక్రమంలో గురువులు నాట్య స్రామాట్ బొమ్మిడి నరేష్ కుమార్, గురుదేవులు మేదిని భుజంగారావు, మలయాళ ఆలయ అధికారులు పాల్గొన్నారు. వీరి యొక్క నాట్యం భరత నాట్య బానిలో ప్రదర్శిం చారు. దానికి తెలంగాణ రాష్ట్రం నుండి తెలుగు వారు కూచిపూడి వారు భరతనాట్యం చేయడం వారికి చాలా ఎంతో ఆనందం కలిగించి వారిని మలయాళ అర్చకులు వైష్ణవ సాంప్రదాయంలో వేదమంత్రాలతో గురువులను పిల్లలను ఆశీర్వాదం అందించారు. ప్రతి సంవత్స రం రావాలని కోరారు. ప్రదర్శన అనంతరం గురువులను విద్యార్థులులను ఆలయం వారు మెమోంట్‌తో సర్టిఫికేట్‌తో ఘనంగా సత్కరించారు.

# శ్రీదుర్గా మాత శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

జగిత్యాల రూరల్, ప్రభాతవార్త :



జగిత్యాల మండలం రూరల్ గ్రామం లక్ష్మిపూర్‌లో బుధవారం రోజున శ్రీదుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్స వాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారిని దర్శించుకొని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు సుఖ శాంతులతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించిన ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు యూత్ నాయకులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు వివిధ హోదాలో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

# దుర్గామాతను దర్శించుకున్న ప్రభుత్వ విప్ అడ్లూరి

గొల్లపల్లి, ప్రభాతవార్త :



దుర్గామాత నవరాత్రోత్సవాల సందర్భంగా

గొల్లపల్లి మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ఉత్స వాలలో పాల్గొన్న ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని శ్రీకళ్యాణ రామచంద్రస్వామి, శ్రీభక్తాంజనేయ స్వామి ఆలయాల ఆవరణలో నిర్వహిస్తున్న నవరాత్రి ఉత్స వాలలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారు సర స్వతి మాత అలంకరణలో దర్శన మివ్వగా నిర్వాహకులు అభిషేకం నిర్వహించగా ప్రభుత్వ విప్ అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం చేశారు. పాడి పంటలు సమృద్ధిగా పండి ప్రజలు సుఖ సంతోషాలతో ఆనందంగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నారన్నారు. పూజారులు, ఉత్సవ కమిటీ నిర్వాహకులు తీర్థ ప్రసాదాలు అందించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు నిశాంత్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ పురపాటి రాజిరెడ్డి, డైరెక్టర్లు చాడ సత్తన్న, కట్ట లక్ష్మణ్, జేరిపోతుల కొము రయ్య, కొక్కుల జలేంధర్, యువత అధ్యక్షులు పురంశెట్టి గౌతం, సీనియర్ నాయకులు రాపల్లి గంగన్న, గురిజెల బుచ్చిరెడ్డి, నేరెళ్ల మహేష్, గాజంగి సత్తయ్య, చెవులమద్ది వినోద్, తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త



## మెడికల్ కాలేజీలో బతుకమ్మ సంబరాలు

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా కేంద్రంలోని మెడికల్ కాలేజీలో మంగళవారం ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికల్ కాలేజి విద్యార్థినిలుతో పాటు డాక్టర్లు ఉపన్యాసకులు కార్యాలయ సిబ్బంది బతు కమ్మ వేడుకల్లో పాల్గొని ఆటపాటలతో ఉత్సా హంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డిఆర్ ఎస్ఎస్ఎస్ కద్రి, డాక్టర్ భారతి, డా. వై. జ్యోతి, డా. కళాశిల్ప, ఎల్. నీలాదేవి, ఎ. నవీన్‌కుమార్, జె. రత్నాకర్‌రావు, సిహెచ్ శైలజ, జి. సుమలత, పల్లవి, ప్రసన్న, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## కమనీయం సరస్వతి పూజ

**-విద్యార్థులచే సామూహిక పూజ**

**-కొనసాగుతున్న దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాలు**

జగిత్యాల టౌన్, ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా కేంద్రంలోని నవదుర్గా పీఠక్షేత్రంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి శరన్నవరాత్రోత్స వాల్లో భాగంగా అమ్మవారు సరస్వతి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. బుధవారం మహాపూజ, మంత్రపుష్పం, ప్రసాద వితరణ మూల నక్షత్రం సందర్భంగా అమ్మవారి సన్నిధిలో చిన్నారులకు సరస్వతి పూజ అక్షరాభ్యాసం నిర్ణయించారు. సాయంత్రం అమ్మవారికి శాకాంభరీ అలంకరణ నవహారతుల జీవనలక్ష్మి బతుకమ్మ పండుగ సంబరాలు చండి హావనం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ఒడిబియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. వేద బ్రాహ్మణుల మంత్రోత్స రణల మద్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కార్యనిర్వాహక సభ్యులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చేతుల మీదుగా వృద్దులకు చీరల పంపిణీ

భీమారం, ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా భీమారం మండలం గోవిందారం గ్రామానికి చెందిన ప్యాట నారాయణ్ పటేల్ సౌదీ అరేబియాలో ఉన్నటువంటి జగిత్యాల బ్రాండ్ పటేల్ రైస్ వ్యవస్థాపక అధ్యక్షులు తమ స్వగ్రామంలో గత కొన్ని సంవత్స రాలుగా ఊరులో ఉన్న వృద్దులకు దసరా బతుకమ్మ పండుగ సందర్భంగా నూతన వస్త్రాలను అందిస్తున్నారు. అలాగే ఈ సంవత్స రం కూడా వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా బుధవారం రోజున గోవిందారం గ్రామంలోని సుమారు వంద మంది వృద్దులకు చీరలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ భీమారం, మేడిపల్లి మండల అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్‌రెడ్డి, ఏనుగు రమేష్‌రెడ్డి, ఉపాద్యాక్షులు తోకల నర్స య్య, గ్రామ శాఖ అధ్యక్షులు శేఖర్, కాంగ్రెస్‌పార్టీ నాయకులు పుల్లూరి దేవయ్య, లింగయ్య, వెంకటేష్, తిరుపతి, రత్నాకర్, సత్తయ్య, వివిధ గ్రామాల కాంగ్రెస్‌పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన ఎస్ఐ

బచ్చన్నపేట, అక్టోబరు 9 ప్రభాతవార్త :

బచ్చన్నపేట సద్దుల బతుకమ్మ నిమజ్జనం కార్యక్రమంలో పాల్గొనే మహిళలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఎంపీడీవో మల్లికార్జున్‌తో కలిసి ఎస్ఐ హమీద్ బుధవారం బచ్చన్నపేట పట్టణ కేంద్రంలోని సద్దుల బతుకమ్మ నిమజ్జనం చేసే చెరువు స్థలాన్ని అధికారులతో పరిశీలించారు. ముఖ్యంగా పిల్లలను చెరువులవద్దకు అనుమతించవద్దని నిమజ్జనం ప్రదేశంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శి సూచించారు.

# బీసీ జేఏసీ సత్యాగ్రహ దీక్ష విజయవంతం

### -చట్టసభల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ల కోసం పోరాటం

మెట్‌పల్లి, ప్రభాతవార్త

చట్టసభల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ మెట్‌పల్లి పట్టణంలో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన బీసీ సత్యాగ్రహ దీక్ష విజయవంతం అయ్యింది. ఈ సత్యగ్రహ జేఏసీ దీక్షలో కోరుట్ల నియోజక వర్గంలోని నాలుగు మండలాల బీసీ ప్రజానీకం పాల్గొని మాట్లాడుతూ బీసీలకు చట్టసభల్లో 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని, కులగణన చేపట్టే వరకు ఈ ఉద్యమం నిరంతరం కొనసాగుతుందన్నారు. జనాభాలో 60శాతం ఉన్న బీసీలు అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారని, బీసీ ఉద్యమాన్ని ఉదృతం చేసి గ్రామ స్థాయి నుండి మండల స్థాయి వరకు, నియోజకవర్గ స్థాయిలో బలోపేతం చేసి హక్కులు సాధించుకుంటామన్నారు. అనంతరం సత్యగ్రహ దీక్షను తెలంగాణ జన సభ రాష్ట్ర అధ్యక్షుడు రాజారాంయాదవ్ నిమ్మరసం



ఇచ్చి దీక్ష విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ చైర్మెన్ పుప్పాల లింబాద్రి, కన్వీనర్ తొగిటి అంజయ్య, బొడ్ల రమేష్, తుల రాజేందర్, గోనె ప్రసాద్ , నగేష్, రాములు, పురుషక్షత్తం, భారతి, సుగుణాకర్, లింగారెడ్డి, నర్సు, ప్రవీణ్, రమేష్, సింహాద్రి, గట్టయ్య, సత్యనారాయణ, రఫీ, హన్మండ్లు, రవీందర్, నాగరాజు, రమేష్, పవన్, పలువురు మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసలు పాల్గొన్నారు.

# హామీల అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వ కట్టుబడి ఉంది

మెట్‌పల్లి, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలో శాసన సభ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చిన హామీల అమలుకు కట్టుబడి ఉందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. మెట్‌పల్లి మండలంలోని ఆత్మనగర్ గ్రామానికి చెందిన మగ్గిడి మౌనిక డీఎస్సీలో ఉపాధ్యాయ ఉద్యోగం సాధించగా, వారి కుటుంబ సభ్యులను బుధవారం కృష్ణారావు శాలువాతో సత్కరించి, అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం యువతకు ఉద్యోగాలు కల్పిస్తుందని, గత పది సంవత్సరాలు టీఆర్ఎస్ పరిపాలనలో కేసీఆర్ యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని బూటకపు హామిలు ఇచ్చి కల్వకుంట్ల కుటుంబ సభ్యులంతా వారి కొడుకులకు ఉద్యోగాలు కల్పించుకున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ యువజన అధ్యక్షుడు ఏలేటి మహిపాల్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ, మాజీ ఎంపీపీ పాలెపు నీల, చిలువేరి విజయ్, రాజకిరణ్, మారుతి, తిరుపతిరెడ్డిలు పాల్గొన్నారు.

## ఉప్పరపల్లి వాసికి దసరా పురస్కారం

కేసముద్రం, అక్టోబర్ 9, ప్రభాతవార్త



అవని వారధి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విజయదశిమి సందర్భంగా సేవాభావంతో సమాజ అభివృద్ధికి కృషి చేసే వారికి ప్రతి సంవత్సరం అందించే దసరా పురస్కారాన్ని మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన మంద విక్రమ్ అందుకున్నారు. హైదరాబాద్‌లోని శ్రీ త్యాగరాయ గానసభ ఆడిటోరియంలో బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి హాజరైన విక్రమ్ విద్యారంగం, సామాజిక రంగాల్లో తన తోడ్పాటును అందిస్తున్న నేపథ్యంలో ఆయనకు ఈ పురస్కారం అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా పురస్కారాన్ని ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నర్సింగ్‌గౌడ్ చేతుల మీదుగా అందుకున్నాని, అందుకు తనకెంతో ఆనందంగా ఉందని అన్నారు.

## పోలీస్ జాబ్‌మేళాలో 45 మందికి ఉద్యోగాలు

గంగారం, అక్టోబర్ 9, ప్రభాతవార్త

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో మంగళవారం జిల్లా పోలీస్‌శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్‌మేళాకు ఎజెన్సీలోని గంగారం మండలం నుండి నిరుద్యోగ యువకులు పెద్దమొత్తంలో తరలి వెళ్లారు. వివిధ కంపెనీలవారు తమ కంపెనీల్లో ఉద్యోగాల కల్పన కొరకు పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాకు మండలం నుండి 110 మంది తరలి వెళ్లగా అందులో 45 మంది వివిధ కంపెనీల్లో ఉద్యోగాలు పొందినట్లు ఎస్ఐ రవికుమార్ తెలిపారు. ఎంపిక అనంతరం నియామక పత్రాలు అందజేసారు. కాగా తమకు అవకాశం కల్పించిన ఎస్పీ రాంనాథ్ కేకన్‌కు, సిఐ బాబురావుకు యువకులు కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రీన్ రిసార్ట్‌లో బతుకమ్మ వేడుకలు

నర్సంపేట, అక్టోబర్ 9, ప్రభాతవార్త



దసరా ఉత్సవాలను పురస్కరించుకొని గ్రీన్ రిసార్ట్‌లో డాక్టర్ లెక్కల విద్యాసాగర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో ఎక్కడ లేని విధంగా దేవుడిని పూజించడానికి ఉపయోగించే పువ్వులను పూజించే సంస్కృతి తెలంగాణలో ఉండటం గర్వకారణం అని తెలంగాణ సాంస్కృతిక సాంప్రదాయాలను గౌరవించుకోవడం అందరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, ఎన్ఆర్ఐ సెల్ అధ్యక్షుడు శానబోయిన రాజ్‌కుమార్, సిఐటియు జిల్లా నాయకులు అనంతిరి రవి, ప్రముఖ జర్నలిస్టులు కుండె సురేష్, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## బతుకమ్మ ఆట స్థలాన్ని పరిశీలించిన మున్సిపల్ చైర్‌పర్సన్

నర్సంపేట, అక్టోబర్ 9, ప్రభాతవార్త

పట్టణంలోని సద్దుల బతుకమ్మ ఆట స్థలాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ గుంటి రజిని కిషన్ కౌన్సిలర్లు, అధికారులతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ మహిళలకు ఎలాంటి అవంతరాలు లేకుండా ఏర్పాట్లు చేయాలని పలు సూచనలు చేశారు. మహిళలకు, ఆడపడుచులకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు. మున్సిపల్ కౌన్సిలర్లు అధికారులు, లైటింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త

ఇబ్రహీంపట్నం, మల్లాపూర్

## నేడు మెగా ఉచిత వైద్య శిబిరం

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త



పట్టణంలోని సాయి శ్రీనివాస హాస్పిటల్‌లో నేటి 25సంవత్సరాలు పూర్తి చేసుకున్నందున ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆస ్పత్రి అధినేత, డాక్టర్ బెజ్జాల శ్రీనివాస్ తెలిపారు. ఈ శిబిరానికి యశోధ ఆస్పత్రి వైద్య నిపుణులు అంకాలజీ, మెదడు, నరాల, ఎముకల, రుమటాలజీలకు సంబంధిం చిన వైద్య నిపుణులు వస్తున్నారని, ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ బెజ్జారపు శ్రీనివాస్, అవుట్ల లక్ష్మణ్‌లు తెలిపారు.

## దుర్గామాత ఉత్సవాల్లో అన్న ప్రసాద వితరణ

కేసముద్రం, అక్టోబర్ 9, ప్రభాతవార్త

మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో శ్రీ భవాని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. ఉత్సవ కమిటీ అధ్యక్షుడు జీజుల సందీప్ మాట్లాడుతూ పది సంవత్సరాలుగా తమ కమిటీ ఆధ్వర్యంలో దుర్గాదేవి ఉత్సవాలను నిర్వహించడం జరుగుతున్నదని, ఉత్సవ కమిటీ సభ్యులు సతీష్, మధుకర్, శ్రీనాథ్, అశోక్, పవన్, శివ, రాజేందర్, జ్ఞానదీప్, రవీందర్ పాల్గొన్నారు.

# సద్దుల బతుకమ్మకు సర్వం సిద్ధం

### ప్రకృతి పూలతో పూజించే గొప్ప పండుగ బతుకమ్మ

### పల్లెలు,పట్టణంలో పండుగ సందడి

పరకాల,ప్రభాతవార్త:

తెలంగాణ ఆడపడుచులకు అట్టహాసంగా జరుపుకునే బతుకమ్మ పండుగకు గురువారం జరిగే సద్దుల బతుకమ్మతో తెరపడనుంది.సద్దుల బతుకమ్మ కోసం పరకాల డివిజన్‌లో బుదవారం ఉదయం నుంచే ఏర్పాట్లు హడావుడిగా మొదలైంది.సద్దుల బతుకమ్మ తయారీకి అవసరమైన పూల సేకరణలో ఇంటిల్లిపాది ప్రయత్నాలలో ఉన్నారు.ఉదయం నుంచే పరకాలలో పూల అమ్మకాలు మొదలయ్యాయి.గ్రామీణ ప్రాంతాల నుంచి బతుకమమన తయారీకి ఉపయోగించే తంగేడు,గునుగు పూలతో పాటు బంతి, చామంతి,కలువ పూలు సేకరించి పట్టణంలోని ప్రధాన కూడళ్లలో అమ్మకాలనికి పెట్టారు.పరకాల బస్టాండ్ చౌరస్తా,వెలంపల్లి రోడ్డు కూరగాయల మార్కెట్ తదితర ప్రాంతాల్లో గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చినవారు పూల విక్రయాలు కొనసాగిస్తున్నారు.గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చి పట్టణంలో స్తిరపడిన కొందరు తమకు తెలిసిన వారితో అక్కడి నుండి తంగేడు గునుగు పూలను తెప్పించుకుంటుండగా ఆ అవకాశం లేని వారు ధర ఎక్కువైనా పట్టణంలోని వివిద ప్రాంతాలలో పూలు కొనుగోలు చేస్తున్నారు.గత ఏడాదితో పోల్చితే ఈ సారి కాస్త పెద్ద సైజ్ బతుకమ్మ తయారు చేయాలనే ప్రయత్నంలో మహిళలు ఉంటే అందుకు అనుణంగా మగవారు పూల సేకరణలో తలమునకలుగా ఉన్నారు.సద్దుల బతుకమ్మ కోసం మహిళలు పెద్ద ఎత్తున షాపింగ్ చేస్తున్నారు.చీరలు,రెడిమెడ్ దుస్తులు ఇప్పటికే చాలా మట్టుకు పూర్తయినా బుదవారం కూడా ఆయా బట్టల షాపులలో మహిళల కొనుగోళ్ల సందడి కొనసాగింది.అదే విదంగా సౌందర్య సాదనాలు విక్రయించే షాపులలో బంగారం షాపులలో కూడా మహిళల కొనుగోళ్ళతో కిటకిటలాడాయి.పూలు ఇతర కొనుగోళ్లతో పట్టణం కిక్కిరిసిపోయాయి.

### యంత్రాగం విస్తృత ఏర్పాట్లు..

కాగా గురువారం జరిగే సద్దుల బతుకమ్మకు అధికార యంత్రాగం విస్తృత ఏర్పాట్లు చేస్తోంది.సద్దుల బతుకమ్మ వేడుక జరిగే పశువుల సంత మైదానం,దామెర చెరువు ప్రాంతాల్లో బతుకమ్మ వేడుకలకు పురపాలక సంఘం ఏర్పాటు చేస్తోంది.సద్దుల బతుకమ్మ వేడుక జరిగే ప్రాంతాలను చదును చేయడం.దుమ్ము రేగకుండా నీళ్ల చల్లడం,ఆయా ప్రాంతాలకు వెళ్లే మార్గాలలో లైటింగ్ ఏర్పాటు చేయటం వంటి పనులు జోరుగా కొనసాగుతున్నాయి.

# బతుకమ్మ ఘాట్ వద్ద ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ చైర్‌పర్సన్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



పట్టణంలోని మున్సిపల్ అధ్వర్యంలో ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. బతుకమ్మ ఘాట్ వద్ద ఏర్పాట్లును మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ బుధవారం పరిశీలించారు . ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ మానేరు తీరంలో బతుకమ్మ ఘాట్ వద్దకు అధిక సంఖ్యలో మహిళలు బతుకమ్మ సంబరాలలో పాల్గొనడం జరుగు తుందని వారికి ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా మౌళిక వసతులు కల్పించాలని అధికారులకు ఆదేశించారు. వీలిన గ్రామలలో బతుకమ్మ సంబరాల బతుకమ్మ పండుగను కన్నుల పండుగల నిర్వహించుకునేలా దాదాపు 15 లక్షల రుపాయాల నిధులను కేటాయించడం జరిగిందని తెలిపారు. పారిశుధ్య నిర్వహణలోపం ఎక్కడా లేకుండా పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపిరు. ఈ పరిశీలనలో మున్సిపల్ కమిషనర్ మీర్జా పసహత్ అలీ బేగ్, వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, కౌన్సిలర్లు కల్లూరి రాజు, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాని, మ్యాన రవి, బత్తుల రమేష్, మల్లికార్జున్, ఎల్లయ్య, మున్సిపల్ డిఈ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలకు వచ్చిన నిధులు వివరాలపై నేషనల్ టీం పరిశీలన

ఓదెల, ప్రభాత వార్త:



నేషనల్ లెవల్ మానిటరింగ్ టీం వారు మండలంలోని పోత్కపల్లి, గుంపుల గ్రామాలలో బుధవారం పర్యటించారు. ఈ పర్యటనలో సందర్భంగా ఎన్ఎల్ఎం టీం గ్రామ పంచాయతీ ల రికార్డులు, 2022 నుండి వచ్చిన ఫండ్స్ వివరాలు, ఈజిఎస్ పథకం క్రింద చేసిన పనులను పరిశీలించి ఆ పనులకు నేమ్ బోర్డ్ ఉన్నాయా లేదా అని పరిశీలించారు. అదే విధంగా మహిళా సంఘముల ద్వారా మహిళలు ఎంత ఋణములు పొందిన్నారు, మహిళలు వ్యక్తిగతంగా రుణాలు తీసుకోని వాటి ద్వారా ఎంత అభివృద్ధి చెందారు. రెండు గ్రామాలలో ఎంత మంది పెన్షన్ పొందుతున్నారు, అలాగే ఎన్ని జాబ్ కార్డులు ఉన్నాయి వాటి వివరాములు తెలుసుకోవడానికి గ్రామాలలో పర్యటించి వాటి వివరములు సేకరించారు. ఈ కార్యక్రమంలో సివి బాలమురళి, ఎస్‌కె సునీల్, ఎంపిడివో తిరుపతి, జిల్లా ఎస్‌బిఎం అధికారి రాఘవులు, జిల్లా విజిలెన్స్ అధికారి పంజాల కొమురయ్య, ఏపివో ఎస్. రమేష్, ఈసి శ్వేత, టిఏ జనార్ధన్, టిఏ తిరుపతి నాయక్, గ్రామపంచాయతీ కార్యదర్శులు రామినేని కుమారస్వామి, రాకేష్ వర్మ, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇరాక్‌లో ఉన్న అజయ్‌ను స్వదేశానికి రప్పించండి

## -ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి మొరపెట్టుకున్న తల్లిదండ్రులు

సారంగాపూర్,ప్రభాతవార్త :



సారంగాపూర్ మండల కేంద్రానికి చెందిన పల్లపు అజయ్ 14 నెలల క్రితం ఇరాక్ వెళ్లాడు. అక్కడ ఏజెంట్ చేతిలో మోసపోయాడు అని ఒక సెల్ఫీ వీడియో రిలీజ్ చేసాడు. దీనితో ఆ యువకుడు అక్కడ ఏజెంట్ చేతిలో మోసపోయి ఒక్క పూట తిండితో కాలం వెళ్లదీస్తున్నట్లు సెల్ఫీ వీడియోలో తెలిపాడు. ఈ విషయాన్ని మాజీ మంత్రి ,పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి దృష్టికి వాళ్ల తల్లిదండ్రులైన రాధ, గంగయ్య తీసుకవెళ్లారు. తమ కుమారుడిని స్వదేశానికి రప్పించాలని మోరపెట్టుకున్నారు. దీనిపై ఇండియన్ ఎంబేసి ఫిర్యాదు చేసి, ముఖ్యమంత్రి ద్వారా అధికారులు చర్యలు తీసుకునేలా మాట్లాడుతానని హామీ ఇచ్చారు. ఈ విషయంపై ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పోలీస్ అధికారులతో మాట్లాడారు.

# సరస్వతి రూపంలో కనకదుర్గ అమ్మవారు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



కనకదుర్గా సేవా సమితి ఆధ్వర్యంలో అష్టలక్ష్మి దేవాలయ ఆవరణలో నిర్వహిస్తున్న దుర్గా శరన్నవరాత్రోత్స వాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా ఏడవ రోజు బుధవారం కనకదుర్గా అమ్మవారు సరస్వతి దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీమాన్ నంబి వేణుగోపాలచార్య, గోవిందుల రాధాకృష్ణ, వేదపండితులచే విద్యార్థులకు సామూహిక సరస్వతి పూజ అనంతరం అభిషేకం నక్షత్ర హారతి, మహిళలు, భవానీ దీక్ష స్వాములతో ,భక్తులతో అమ్మవారు మండపం కిటకిటలాడింది. అనంతరం విద్యార్థులకు, భక్తులకు అల్పాహారం అందించడం జరిగింది. సాయంత్రం మాతలచే సామూహిక కమలార్చన ఘనంగా నిర్వహించారు. సప్త హారతులతో మండపం ప్రాంగణం భక్తకీర్తనలతో మారుమోగింది.

# వర్ష బాధితులకు దుప్పట్లు పంపిణి

గంగారం, అక్టోబర్ 9, ప్రభాతవార్త



మండలంలోని కాటినాగారం, పెద్దఎల్లాపురం గ్రామాల్లో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన కుటుంబాల వారికి ఇండియన్ రెడ్‌క్రాస్ సంస్థ మానుకోట జిల్లాశాఖ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణి చేసారు. ఈమేరకు బుధవారం రెడ్‌క్రాస్‌సంస్థ ప్రతినిధులు ఆయా గ్రామాల్లో పర్యటించి మొత్తం 70 కుటుంబాలకు ఒక్కొక్కరికి రెండు దుప్పట్లు చొప్పున అందజేసారు. వీటితో పాటు తాటిపత్రులు కూడా అందజేసారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ పి వరప్రసాద్, ఎం వెంకటరెడ్డి, కట్ల వెంకన్న, తహసీల్దార్ రాము, వైద్యాధికారిణి ప్రత్యూష, ఎపిఎం శ్రీనివాస్, విఏ శ్రీను పాల్గొన్నారు.

# విద్యుద్ఘాతానికి గురై రైతు మృతి

గూడూరు, అక్టోబర్ 9, ప్రభాతవార్త

వ్యవసాయ బావి వద్ద మోటారు పెట్టేందుకు వెళ్లి విద్యుద్ఘాతానికి గురై ఓ రైతు మృతి చెందిన సంఘటన బుధవారం సాయంత్రం జరిగింది. స్థానికులు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. మండలంలోని బొల్లెపెల్లి శివారు చిన్న వడ్డెరగూడెంకు చెందిన సంపంగి అయిలయ్య (52) బుధవారం సాయంత్రం పొలానికి నీళ్లు పెట్టి వస్తానని చెప్పి ఇంట్లో నుండి వెళ్లాడు. ఆ తర్వాత చీకటి పడి ఎంత సెపటికీ ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పొలం వద్దకు వెళ్లి చూడగా వ్యవసాయబావి వద్ద అయిలయ్య విద్యుద్ఘాతానికి గురై మృతి చెంది స్టార్టర్ పక్కనే పడి ఉన్నాడని గ్రామస్తులు తెలిపారు. మృతుడికి ఇద్దరు కూతుర్లు, ఒక కుమారుడు ఉన్నారు




# ఆలయ నిర్మాణానికై కేంద్ర మంత్రికి వినతి

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండలం ముస్తాఫనగర్ గ్రామంలో శిధిలావస్థలో ఉన్న హనుమాన్ దేవాలయ నిర్మాణానికి కృషి చేయాల్సిందిగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌కు గ్రామస్తులు బుధవారం వినతిపత్రం అందచేశారు. కరీంనగర్‌లో కేంద్ర మంత్రిని కలిసి ఆలయ నిర్మాణం, అన్ని కుల సంఘాల భవన నిర్మాణాలకు నిధులు మంజూరు చేసి గ్రామాన్ని అభివృద్ధి చేయాలని వినతిపత్రంలో విజ్ఞప్తి చేశారు. అందుకు మంత్రి సానుకూలంగా స్పందించినట్లు గ్రామాభివృద్ధి కమిటి అధ్యక్షుడు కృష్ణకాంత్ యాదవ్ తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో గ్రామానికి చెందిన కొక్కు రాజం, శివాని దేవయ్య, శ్రీనివాస్, బండ రమేష్, బాలరాజు, బండ దేవయ్య, అనంత రాజయ్య, బండ నరేష్, శెరిపల్లి నర్సింలు, అంజయ్య, బాలకృష్ణయ్యలతో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# హైమస్ లైట్లు ప్రారంభం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండల కేంద్రంలోని హనుమాన్‌నగర్‌లో ఏర్పాటు చేసిన హైమస్ లైట్లను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహ్మద్ హమీద్ బుధవారం రాత్రి ప్రారంభించారు. ఎస్‌డిఎఫ్ నిధుల ద్వారా మండల వ్యాప్తంగా 25 హైమస్ లైట్లు మంజూరయినట్లు తెలిపారు. మంజూరయిన హైమస్ లైట్లను ఆయా ప్రాంతాలలో ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# సరస్వతీ దేవిగా పూజలందుకున్న దుర్గామాత

గూడూరు, అక్టోబర్ 9, ప్రభాతవార్త

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు బుధవారం నాటితో ఏడవ రోజుకు చేరుకున్నాయి. ఈరోజు అమ్మవారు సరస్వతీ దేవి రూపంలో భక్తుల పూజలను అందుకుంది. ఒకవైపు పెద్దలు ప్రతిరోజు లాగే నిత్యపూజలు చేయగా చదువుకునే పిల్లలు సరస్వతి రూపంలో ఉన్న అమ్మవారి ముందు పుస్తకాలు ఉంచి మొక్కుకున్నారు. గూడూరులోని సనాతన శివాలయంలో నిర్వహించిన పూజల్లో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా మండలంలోని అయోధ్యాపురం గ్రామంలో నవరాత్రి ఉత్సవాలు నిర్వహించే మండపం వద్ద అష్టోత్తర శతనామావళి పూజలు, కుంకుమ పూజ, హోమాలు నిర్వహించారు. అమ్మవారిని తెల్లరంగు చీరతో అలంకరించి భక్తులకు కనువిందు చేసారు. అదేవిధంగా పొనుగోడు గ్రామంలో, గూడూరులోని సాయిబాబా మందిరంలో, ప్రధాన రహదారిపై ఉన్న దుర్గా బేకరి సమీపంలో ఏర్పాటు చేసిన మండపాల్లో కూడా అమ్మవారిని సరస్వతీ మాతగా అలంకరించి భక్తుల దర్శనార్ధం ఉంచారు. ఎప్పటిలాగే పూజా ద్రవ్యాలతో మండపాల వద్దకు చేరుకున్న భక్తులు అమ్మవారిని తనవితీర కొలుచుకున్నారు.

# డ్రాగన్ ఫ్రూట్ సేద్యంలో విశ్రాంత ఉపాధ్యాయుడు

**- సేంద్రియ ఎరువులతో సాగు - లాభాల బాటలో రైతు**
**- డ్రాగన్ మొక్క జీవితకాలం 30 సంవత్సరాలు**
**- మెలుకువలతో సేద్యం చేస్తున్న కల్లెం సుభాష్ రెడ్డి**
**- మార్కెట్‌లో మంచి గిట్టుబాటు ధర**





**చొప్పదండి ప్రభాతవార్త:** చొప్పదండి పట్టణానికి చెందిన ఒక విశ్రాంత ఉపాధ్యాయుడు వ్యవసాయంపై మక్కువ చూపుతూ డ్రాగన్ ఫ్రూట్‌ను సేద్యం చేస్తున్నారు. 32 సంవత్సరాలుగా విద్యరంగంలో విశిష్ట సేవలను అందించి ఎందరో విద్యార్థులను అత్యున్నతులుగా తీర్చి దిద్దిన ఆ ఉపాధ్యాయునికి వ్యవసాయం అన్న పండ్ల తోటల పెంపకం అన్న ఎంతో ఇష్టం. ప్రభుత్వ ఉపాధ్యాయునిగా సేవలను అందిస్తున్న సమయంలో కూడా సెలవు దినాలలో వ్యవసాయాన్ని చేస్తూ సంతృప్తిని పొందేవారు. డ్రాగన్ ఫ్రూట్‌కు మార్కెట్‌లో మంచి గిట్టుబాటు ధర ఉండడంతో విశ్రాంత ఉపాధ్యాయుడు కల్లెం సుభాష్ రెడ్డి డ్రాగన్ ఫ్రూట్‌పై మక్కువ చూపి తనకున్న వ్యవసాయ భూమిలో ఒక ఎకరండ్రాగన్ ఫ్రూట్‌ను సేద్యం చేస్తున్నారు. ఒక ఎకరం స్థలంలో ఐదువందల పోల్స్‌ను వేసి అధికారుల సూచనల మేరకు ఒక పోలుకు నాలుగు డ్రాగన్ మొక్కలను సేద్యం చేస్తూ లాభాలను గడిస్తున్నారు. ప్రస్తుతం డ్రాగన్ ఫ్రూట్ తోట వయసు రెండు సంవత్సరాలు దీని జీవిత కాలం 30 సంవత్సరాలు ఉంటుందని రైతుతెలిపారు. డ్రాగన్‌ఫ్రూట్‌లో విశిష్ట ఆరోగ్య లక్షణాలతోపాటు ప్లెట్‌లెట్స్‌ను పెంచే గుణం ఎక్కువగా ఉండడంతో మార్కెట్‌లో డ్రాగన్ ఫ్రూట్‌కు మంచి డిమాండ్ ఉంది. గత సంవత్సరం క్రిందట ఒక ఫ్రూట్ 100 నుండి 150 రూపాయలకు అమ్మిన రోజులు కూడా లేకపోలేదు. ప్రస్తుతం బయట మార్కెట్‌లో 200 నుండి 300 రూపాయల వరకు కిలో ధర ఉంది. ఈ రైతు తన తోటముందే డ్రాగన్ ఫ్రూట్‌లనువిక్రయాలు చేస్తున్నారు. ఒక కిలోకు 150 రూపాయలకే అందిస్తూ ఔన్నత్యాన్ని చాటుకుంటున్నారు. అంతర్గాత పంటగా మునగ చెట్లను పెంపు చేస్తున్నారు. రసాయన ఎరువులు వాడకుండా సేంద్రియ ఎరువులను వాడుతూ మంచి దిగుబడిని గడిస్తున్నారు. ప్రతిరోజు 80 కిలోల నుండి 100 కిలోల వరకు తన తోట వద్దనే క్రయవిక్రయాలు జరుపుతున్నారు. అక్టోబర్‌మాసంలో పువ్వు దశలో వచ్చిన డ్రాగన్ ఫ్రూట్ నవంబర్ డిసంబర్ వరకు కాత వస్తుందని అన్నారు. డ్రాగన్ మొక్క నాటిన తర్వాత ఎనిమిది నెలల నుండి 12 నెలల మధ్యలో దిగుబడినిస్తుందని తెలిపారు. తానుప్రస్తుతం పెంచిన డ్రాగన్ తోట రెండవ సంవత్సరం అని అన్నారు. గతయేడు కన్నా ఈ యేడు దిగుబడి మేరుగ్గా ఉందని తెలిపారు. తన డ్రాగన్ తోట వద్దనే రెడ్డి డ్రాగన్ ఫ్రూట్ ఫాం ఏర్పాటు చేసి విక్రయాలు జరుపుతున్నట్లు తెలిపారు. ఒక ఎకరం వ్యవసాయ భూమిలో ఆరువేల డ్రాగన్ మొక్కలను పెంపు చేసినట్లు తెలిపారు. పోలుకు నాలుగు మొక్కలతో పాటు పోలు నుండి మరో పోలు వరకు ఒక ఫిట్‌కు ఒక మొక్క చొప్పున నాలుగు మొక్కలను నాటి సేద్యం చేస్తున్నట్లు రైతు వెల్లడించారు. ప్రభుత్వం నుండి అందించే సబ్సిడి సకాలంలో రాక ఇబ్బందులు ఎదుర్కుంటున్నామని రైతు తెలిపారు. సకాలంలో సబ్సిడి అందజేసి రైతులను ఆదుకోవాలని కోరారు.



## శక్తిశాలి భారత్ నిర్మాణమే ఆర్ఎస్ఎస్ ధ్యేయం

**ఆర్ఎస్ఎస్ ప్రాంత సహ వ్యవస్థ ప్రముఖ్ తిరుమల్ జీ**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** శక్తిశాలి భారత్ నిర్మాణమే ఆర్ఎస్ఎస్ ధ్యేయమని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ తెలంగాణ ప్రాంత సహ వ్యవస్థ ప్రముఖ గంటా తిరుమల్ జీ అన్నారు.ఆర్ఎస్ఎస్ జగిత్యాల జిల్లా విజయదశమి ఉత్సవం బుధవారం పట్టణంలోని గీతా విద్యాలయం మైదానంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రధాన వక్తగా విచ్చేసిన తిరుమల్‌జి మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ప్రారంభించి ఈ విజయదశమి ఉత్సవంతో 100 సంవత్సరాలు పూర్తి అయిందన్నారు.వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ పునర్నిర్మాణమే ధ్యేయంగా ఆర్ఎస్ఎస్‌ను డాక్టర్ హెడ్గేవర్ స్థాపించారని తెలిపారు.విజయదశమి ఉత్సవం రోజు శక్తి ఉపాసన ముఖ్య ఉద్దేశంగా ఉంటుందన్నారు.వ్యక్తులు గాని,సమాజం



కానీ,దేశం కానీ శక్తివంతంగా ఉంటేనే మన మాట చెల్లుబాటు అవుతుందన్నారు.శక్తివంతమైన దేశ నిర్మాణం కోసం ప్రజలు కూడా తమ ఆలోచన విధానాన్ని మార్పు చేసుకోవాలని సూచించారు.చుట్టూ శత్రు దేశాలు ఉన్నప్పటికీ అతిచిన్న దేశమైన ఇజ్రాయిల్ అత్యంత శక్తివంతమైన తీవ్రవాదులను మట్టి కనిపిస్తున్న తీరు ప్రతి ఒక్కరికి ఆదర్శంగా ఉందన్నారు.ఇజ్రాయిల్‌లోని ప్రతి వ్యక్తి ఒక సైనికుడేనని,ప్రతి వ్యక్తి ఒక దేశభక్తుడేనని అలాంటి దేశానికి ఎంతటి ఆపద వచ్చిన సులభంగా ఎదుర్కొంటుందన్నారు.దేశంలోని ప్రజల్లో ఎన్ని విభేధాలు ఉన్నప్పటికీ దేశానికి ఆపద వస్తే ఒకే తాటిపై నిలబడే సంస్కృతిని అలవర్చుకోవాలని సూచించారు.అంతకుముందు స్వయం సేవకులు ఈ గీత విద్యాలయం నుండి బయలుదేరి పట్టణంలోని ప్రధాన వీధుల గండ పథ సంచలనం భారతీయ వాయిద్యాలతో నిర్వహించిన ఈ పథసంచరం పట్టణ వాసులను ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ విభాగ సంఘచాలక్ డాక్టర్ భీమనాతిని శంకర్,జిల్లా సంఘచాలక్ డాక్టర్ ఆకుతోట శ్రీనివాసరెడ్డి,నగర సంఘ చాలక్,జిడిగె పురుషోత్తం జిల్లాలోని ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్‌రావు





**- అమ్మలగన్న అమ్మ.. ముగ్గురమ్మల మూలపుటమ్మ**
**- సరస్వతి దేవిగా భక్తులకు దర్శనం.. ఘనంగా చండీయాగం**

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** సృష్టిలో అమ్మలగన్న అమ్మగా.. ముగ్గురమ్మల మూలపుటమ్మగా ఈ జగత్తును తన బిడ్డలుగా, తన ఒడిలో పెట్టుకుని లాలిస్తున్న జగన్మాత.. ఆదిపరాశక్తి.. శ్రీ దుర్గ దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం హుజురాబాద్ నియోజకవర్గంలోని సుమారు రెండు వందలకు పైగా అమ్మవారి దేవి నవరాత్రి మంటపాలలో ఆ తల్లి చదువుల తల్లి బాసర సరస్వతి మాతగా భక్తులకు దర్శనమిచ్చింది. జమ్మికుంట పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీ, మోత్కులగూడెంలో నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారి ఉత్సవ కమిటీ పాలకవర్గం ఆధ్వర్యంలో కనివిని ఎరుగని రీతిలో అమ్మవారికి మహాచండీహోమం ప్రముఖ వేద బ్రాహ్మణులు సముద్రాల ప్రసాదాచార్యులు, సముద్రాల కిషోరాచార్యుల చేతులమీదుగా నాలుగు గంటల పాటు మహా వైభవంగా చండీహోమం నిర్వహించారు. అనంతరం అమ్మవారికి సరస్వతి మాత రూపంలో అలంకరించిన అమ్మవారి ఉత్సవ మూర్తికి వేద మంత్రోశ్చరణల మధ్య కన్నుల పండుగగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. గత ఏడు రోజులుగా అమ్మవారిని వివిధ రూపాలలో దేదివ్యమానంగా అత్యంత భక్తిశ్రద్ధలతో ఉదయం, సాయంత్రం భక్తులు అధిక సంఖ్యలో వచ్చి, ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఈ మహాచండీయాగానికి జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు, తహసిల్దార్ రమేష్‌బాబు, సింగిల్‌విండో చైర్మన్ పొనగంటి సంపత్, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కంకణాల రమారెడ్డిలు ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆశేశంగా తరలివచ్చిన జమ్మికుంట పట్టణ ప్రజలకు మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ప్రత్యేక పూజల్లో చిన్నారులకు అక్షరభ్యాసం గావించారు. కార్యక్రమంలో నిర్వాహకులు ఎర్రబెల్లి సంపత్‌రావు, కె విజేందర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ దిండిగాల మల్లయ్య, జి రాజమౌళి, ముక్క జితేందర్‌గుప్తా, సాయిని రవి, కౌన్సిలర్ శ్రీపతి నరేష్, సిహెచ్ మల్లిఖార్జున్, కొడారి స్వామి, డి శంకర్, సంతోష్‌రెడ్డి, తోడేటి సదాకర్, బల్మూరి మాధవరావు, రాజమౌళి, బొల్లం శ్రీనివాస్, యండి నజీర్‌లతో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ప్రపంచ తెలుగు రచయితల సంఘం నుండి కవికి ఆహ్వానం

**చిగురుమామిడి, ప్రభాతవార్త**

చిగురుమామిడి మండలం గాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ రచయిత, కవి, గాయకుడైన కల్వల రాజశేఖర్‌రెడ్డికి విజయవాడ వేదికగా డిసెంబర్ నెలలో 28,29 తేదీల్లో జరగబోయే ప్రపంచ తెలుగు రచయితల సంఘం, కృష్ణ రచయితల సంఘం ఆధ్వర్యంలో జరపనున్న కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానం అందినట్లు బుధవారం రోజున రాజశేఖర్‌రెడ్డి ప్రభాతవార్తకు తెలిపారు. ఈ సందర్భంగా తాజా, మాజీ ప్రజాప్రతినిధులు సన్నీల్ల వెంకటేష్, అన్నాడి మల్లిఖార్జున్‌రెడ్డి, కోమటిరెడ్డి చంద్రకళ, గ్రామస్థులు, అభిమానులు, స్నేహితులు తదితరులు రాజశేఖర్‌రెడ్డిని అభినందించారు.

## జిల్లాకు చేరిన సీఎం కప్ క్రీడాజ్యోతి

**కరీంనగర్, ప్రభాతవార్త:**

గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రొత్సహిచేందుకు ప్రభత్వం నవంబర్‌లో సీఎం కప్ పోటీలు నిర్వహింస్తుదని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. ఈ సిఎం కప్ క్రీతోత్సవాలకు సంబంధించిన క్రీడాజ్యోతి ర్యాలీకి కమాన్ వద్ద కలెర్టర్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, సీపీ అభిషేక్ మహంతి, అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్, నగరపాలక కమిషనర్ చాహత్ భాజ్ పేయి, యువజన క్రీడల అధికారి శ్రీనివాస్ ఘనం స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ర్యాలీ యొక్క ముఖ్య ఉద్దేశం త్వరలో జరగబోయే సీఎం కప్ గురించి ప్రజల్లో అవగాహన కల్పించి పట్టణ గ్రామీణ ప్రాంతాల నుండి ఎక్కువ క్రీడాకారులు పాల్గోనే విధంగా అవగాన కల్పించడమే ముఖ్య లక్ష్యం అని అన్నారు. అలుగునూర్ చౌరస్తా నుండి కమన్ మీదుగా అంబేద్కర్ స్టేడియం వరకు అట్టహాసంగా సుమారు 800 మంది క్రీడాభిమానులతో క్రీడాజ్యోతి ర్యాలీ కమాన్ నుంచి అంబేద్కర్ స్టేడియం వరకు సాగింది. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ పవన్ కుమార్, ఆర్డిఓ మహేశ్వర్, జిల్లా అన్నతాధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# హైదరాబాద్‌కు తరలిన డిఎస్సికి ఎంపికైన అభ్యర్థులు

**- జెండా ఊపి బస్సులు ప్రారంభించిన అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్**



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం ఇటివల నిర్వహించిన డిఎస్సి పలితాలను విడుదల చేసి ఎంపికైన అభ్యర్థులకు హైదరాబాద్‌లో నియామక పత్రాలను తీసుకోవడానికి జిల్లా నుండి మూడు బస్సులలో 130 మంది బయలు దేరారు.బుధవారం అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. ఎంపికైన అభ్యర్థులను అభినందనలు తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ స్కూల్ అసిస్టెంట్ ఎస్‌జిటి భాషా,పండితులు,పిఈటి,స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్లు కలిసి 130 మంది అర్హత సాధించారని వెల్లడించారు.వీరందరికి ఎల్బీ స్టేడియంలో సిఎం రేవంత్ రెడ్డి నియామక పత్రాలు అందజేయనున్నారని తెలిపారు. ఆరోగ్య ,పోలీస్ సిబ్బంది కేటాయించడం జరిగిందని తెలిపారు. వీరి వెంట విద్యాధికారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్‌టియు స్టేట్ మహిళ అసోసియేట్ ప్రెసిడెంట్ గా రెండవసారి ఎన్నికైన జెట్టి రాధ

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

పిఆర్‌టియుటిఎస్ సంఘంలో స్టేట్ మహిళా అసోసియేట్ ప్రెసిడెంట్ గా రెండవ సారి జెట్టి రాధ ఎన్నికయ్యారు. ఉపాధ్యాయ వృత్తిని చేపట్టి



పిఆర్‌టియు టిఎస్ లో మండల మహిళా ఉపాధ్యక్షురాలి నుండి అంచలంచెలుగా ఎదిగి జిల్లా, స్టేట్ మహిళ అసోసియేట్ ప్రెసిడెంట్ గా ఎన్నికయ్యారు. ఆమె సంఘంలో 37 సంవత్సరాలుగా ఉపాధ్యాయ హక్కుల గూర్చి ఎన్నో పోరాటాలు, ధర్నాలు చేసినందుకు గాను రెండవసారి తమకు అవకాశం కల్పించిన జిల్లా అధ్యక్షులు కర్రు సురేష్, ప్రధాన కార్యదర్శి గుండు కృష్ణమూర్తికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆమె ప్రస్తుతం ఓదెల మండలం ఇందుర్తిలో ఎంపి యుపిఎస్ హెచ్‌ఎంగా విధులు నిర్వహిస్తున్నారు. సంఘం బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని ఆమె ఈ సందర్భంగా తెలిపారు.

## పంగిడిపల్లిలో గ్రంథాలయం ప్రారంభం

**కమలాపూర్, ప్రభాత వార్త:**

కమలాపూర్ మండలం పంగిడిపల్లి గ్రామంలో బుధవారం కమ్యూనిటి లైబ్రెరీ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. లైబ్రెరీ, విభిన్న పుస్తకాల సేకరణతో నిండి ఉంది. అన్ని వయసుల వారికి అందించాలనే లక్ష్యంతో ఈ యొక్క లైబ్రెరీ ఏర్పాటు చేశారు. లైబ్రెరీలో పిల్లల విభాగం నందు కథల పుస్తకాలు, విద్యాసామాగ్రి, నైతిక కథలు, లాంగ్వేజ్ లెర్నింగ్, ఆంగ్ల




వ్యాకరణం, స్పోకెన్ ఇంగ్లీష్ పుస్తకాలు, వ్యక్తిగత అభివృద్ధి, స్వయం సహాయం, ప్రేరణాత్మక పుస్తకాలు, నాలెడ్జీ ఎన్‌హార్స్‌మెంట్ సాధారణ జ్ఞానం, సైన్స్ పుస్తకాలు ఈ యొక్క లైబ్రెరీ ముఖ్య విశేషాలు. ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు దహగం రమేష్ గ్రంథాలయానికి పుస్తకాలను విరాళంగా అందజేశారు. ప్రారంభోత్సవ కార్యాక్రమంలో మాజీ ఉప సర్పంచ్ బెజ్జంకి రాజు, తిప్పారపు యుగంధర్, రాజు, బస్పాటి శ్యాం, పుల్ల నర్సయ్య, ఎండి. అఫీజూ పాషా, ఎండి. అయుబూ, గ్రామస్తులు, యువకులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు. స్థానికులు లైబ్రెరీ పట్ల తమ ప్రశంసలను వ్యక్తం చేశారు. ఇదివారి పిల్లల విద్య, వ్యక్తిగత అభివృద్ధికి విలువైన వనరుగా పరిగణించబడుతుందన్నారు. లైబ్రెరీ అభివృద్ధికి తోడ్పాటునందిస్తానని, దాని నిరంతర విజయానికి భరోసా కల్పిస్తామని వారు హామీ ఇచ్చారు.

## డిఎస్‌సిలో మొదటి ర్యాంక్ సాధించిన ప్రశాంత్ రెడ్డి కి ఘన సన్మానం

**ఓదెల, ప్రభాత వార్త:**

ఓదెల మండలంలోని పెద్ద కొమిర గ్రామానికి చెందిన కొత్తిరెడ్డి ప్రశాంత్ రెడ్డి ఇటీవల విడుదల చేసిన డిఎస్‌సి ఫలితాలలో పిఈటి లో ఉద్యోగం సాధించాడు. డిఎస్‌సిలో 74 మార్కులతో రాష్ట్రంలో మొదటి ర్యాంక్ సాధించిన ప్రశాంత్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ ఓదెల మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు చీకట్ల మొండయ్య, మాజీ ఎంపిటిసి రాగిడి రవీందర్ రెడ్డి, అరుణ్, సదయ్య తదితరులు పాల్గొన్నారు.



## బోయినిపల్లి లో ఘనంగా కాన్షిరాం 18వ వర్ధంతి

**బోయినిపల్లి, ప్రభాత వార్త:**

బోయినిపల్లి మండల కేంద్రంలో బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మాన్యవర్ కాన్షిరాం 18వ వర్ధంతిని బోయినిపల్లి మండల కేంద్రంలో మాజీ మండల కన్వీనర్ పెగ్గెర్ల మహేందర్ ఆధ్వర్యంలో జరుగగా దీనికి ముఖ్య అతిధిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నల్లాల శ్రీనివాస్, జిల్లా ఇంచార్జీ అక్కి



బాలకిషన్, అసెంబ్లీ ఇంచార్జ్ కాంపెల్లి రాజు లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... బహుజన్ సమాజ్ పార్టీని అధికారంలోకి తీసుకురావడమే మనమిచ్చే ఘనమైన నివాళి అని ఆయన అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీని బలోపేతం చేసి అన్ని స్థానాలలో పోటి చేపిస్తామని అన్నారు. బహుజనులకు ఉన్న ఏకైక పార్టీ బహుజన్ సమాజ్ పార్టీనే అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్‌పి సీనియర్ నాయకులు మాంకాళి తిరుపతి, కరీంనగర్ అసెంబ్లీ అధ్యక్షులు ఉల్లేందుల మహేష్, సీనియర్ నాయకులు కట్ట రాజయ్య, పెగ్గెర్ల శేఖర్, భాస్కర్, కన్నం రాజు, సురేష్, మైనార్టీ నాయకుడు షారూఖ్, అలవాలా అంజయ్య, కోరేపు మధు, ఎడపల్లి రాజు, కన్నం అనిల్ తదితరులు పాల్గొన్నారు.






## ఇది కాదా ట్రాన్స్‌కో సిబ్బంది నిర్లక్ష్యం

### ముల్ల పొదల్లో చిక్కుకున్న ట్రాన్స్‌ఫార్మర్

**చిగురుమామిడి, ప్రభాతవార్త:** ట్రాన్స్‌కో అధికారుల, సిబ్బంది నిర్లక్ష్యం పై చిత్రంలో చూడండి. ముల్ల పొదలు, ఏపుగా పెరిగిన గడ్డిలో చిక్కుకున్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్. రోజుల తరబడి ఇలానే ముల్ల పొదల్లో ట్రాన్స్‌ఫార్మర్ ఉండటం వలన తరుచు వచ్చే గాలి వానలు, దుమారాలకు ఫ్యూజులు పోవడం ఫలితంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగడం వంటివి జరుగుతున్నట్లు, ఇది కాదా ట్రాన్స్‌కో సిబ్బంది నిర్లక్ష్యం అని చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామ రైతులు ప్రభాతవార్త ద్వారా ఆరోపిస్తున్నారు. పైగా ఈ దృశ్యం ఎక్కడో కాదు నవాబుపేట గ్రామ విద్యుత్ సబ్ స్టేషన్‌కు అతి సమీపంలో ముల్ల పొదల్లో బుధవారం రోజున ట్రాన్స్‌ఫార్మర్ దర్శనం ఇవ్వడంతో ప్రభాతవార్త కెమెరా క్లిక్ అనిపించడం జరిగింది. అయ్యా ట్రాన్స్‌కో శాఖ అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం వీడి ప్రమాదాలు జరగక ముందే జాగ్రత్తలు వహించండి, రైతులను తరుచుగా ఇబ్బందులకు గురి చేయవద్దని చేతులు జోడించి వేడుకుంటున్నారు.

# అందరికి ఆధార్‌కార్డులే..

### సారు.. మా ఊరి గుడికాడ బతుకమ్మ ఆడినాం.. వాగులో వెయ్యడానికి పోతనాం.. బిత్తరబోయిన కండక్టర్

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**

బతుకమ్మ ఉత్సవాలలో భాగంగా గత వారం రోజులుగా తెలంగాణ పల్లెల్లో అంబారన్నంటే సంబరాలతో పిల్లలు, యువతులు, మహిళలు, వయస్సుతో నిమిత్తం లేకుండా అత్యంత భక్తిశ్రద్ధలతో బతుకమ్మ ఆటలు ఆడుతున్నారు. తీరొక్క పూలతో రంగురంగులతో బతుకమ్మలతో రోజుకోకతీరు నైవేద్యాలతో గౌరమ్మ తల్లిని మహిళలు నిత్యం పూజిస్తున్నారు. నేడు తెలంగాణ వ్యాప్తంగా సద్దుల బతుకమ్మ పండుగను మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో ఈరోజు సాయంత్రం నిర్వహించబోతున్నారు. రెండు రోజుల క్రితం తెలంగాణ పల్లెల్లో చిన్న బతుకమ్మ ఆటలను దేవాలయాల ముందు, పాఠశాలల ముందు పెట్టి ఆడారు. రెండు రోజుల క్రితం ఆ ఊరి గుడి ముందట ఆటలు ఆడిన మహిళలు సాయంత్రం ఆరుగంటలకు బతుకమ్మలు చేతపట్టుకుని, ఆర్టీసీ బస్సు ఎక్కి.. ఎక్కిన వారందరు ఆధార్‌కార్డు కండక్టర్‌కు చూయించడంతో ఒక్కసారిగా బిత్తరపోయాడు. ఎక్కడికమ్మా.. అంటూ కండక్టర్ ప్రశ్నించగా.. మా ఊరి గుడి ముందట బతుకమ్మలు ఆడాము.. మా ఊరికి నాలుగు కిలోమీటర్ల దూరంలో పెద్ద వాగు పోతు ఉంటుంది. ఆ వాగులో బతుకమ్మలు వెయ్యడానికి మేమందరం బయలు దేరినావము.. మా అందరికి ఆధార్‌కార్డులు ఉన్నాయి. సర్కారు మాకు ఇచ్చిన ఈ అవకాశం మాకెంత ఆనందాన్ని కల్గిస్తుంది అంటూ.. మహిళలు అన్న వీడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుండడంతో ఆధార్‌కార్డు మనషులే ఆధారం కాదు.. నీటిలో మునిగిపోయే బతుకమ్మలకు కూడా అండగా నిలిచిన విషయం ప్రచారమాద్యమాలలో పుకార్లు షికార్లు చేస్తున్నాయి.

### అమ్మవారికి పసుపు, కుంకుమలతో పాటు.. కరెన్సీ కట్టలు మోసుకెళ్తున్న మహిళలు

గత వారం రోజులుగా తెలంగాణ పల్లెలు, పట్టణాలలో దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గతంలో కంటే.. దుర్గమాత విగ్రహాలను ఈ ఏడు ప్రజలు పెద్ద సంఖ్యలో ప్రతిష్టించారు. గత ఎనిమిది రోజులుగా దేవి నవరాత్రి ఉత్సవాలు పల్లెలు, పట్టణాలు అనకుండా అత్యంత భక్తిశ్రద్ధలు అనకుండా ఘనంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే అమ్మవారి మంటపాన్ని మూడు కోట్ల రూపాయల కరెన్సీ నోట్లతో సర్వంగా సుందరంగా అలంకరించడానికి మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో పసుపు, కుంకుమలు, పూలు, పండ్లతో పాటు కరెన్సీ నోట్ల కట్టలను వెండి పళ్లాలలో పెట్టి, మంటపాలలో మోసుకెళ్తున్న దృశ్యాలు సామాజిక మాద్యమాలలో గత రెండు రోజులుగా అబాలగోపాలాన్ని సృష్టిస్తున్నాయి. ఇది ఇలా ఉండగా.. అనేక చోట్ల దేవి నవరాత్రులలో అమ్మవారి ఉత్సవ మూర్తులకు పెద్ద మొత్తంలో పది, ఇరవై, యాభై, వంద, రెండు వందలు, ఐదు వందల రూపాలయ కరెన్సీ నోట్లను దండలుగా అల్లి అమ్మవారికి భక్తులు వేస్తున్న దృశ్యాలు తెలంగాణ ప్రజల భక్తి పరావష్యాన్ని కళ్లకు కట్టినట్లుగా సోషల్ మీడియాలో దర్శనమిస్తున్నాయి. అంతట అమ్మ దయ.. తెలంగాణపై ఉండాలని సమృద్ధిగా వర్షాలతో, పాడి పంటలతో, పిల్ల పాపలతో, సుభిక్షంగా, సుఖసంతోషాలతో ఉండాలని మనమంత కోరుకుందాం.



# తెలంగాణలో భవిష్యత్ అంతా బిజెపిదే

### రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి

ఓదెల, ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్రం లో భారతీయ జనతా పార్టీ అధికారం దిశగా అడుగులు వేస్తోందని, తెలంగాణలో భవిష్యత్ అంతా బిజెపిదేనని రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి పేర్కొన్నారు. బిజెపి నూతన సభ్యత్వ నమోదులో భాగంగా పెద్దపల్లి నియోజకవర్గం ఓదెల మండల పరిధీలోని పోత్కపల్లి 171, 172, 173 బూత్ లలో ఇంటింటికి వెళ్ళి నూతన సభ్యత్వ నమోదు కార్యక్రమంలలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... గ్రామస్థాయిలో బిజెపి ని బలోపేతం చేయడం కొరకు కృషి చేస్తామని, అదే విధంగా ప్రతి బూత్ లో 2 వందలకు తగ్గకుండా సభ్యత్వాలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజల నుండి మంచి స్పందన వస్తుందని ఆనందం వ్యక్తం



చేశారు. అటు హర్యానా, జమ్ము కాశ్మీర్ లో బిజెపి అత్యధిక స్థానాలను గెలుచుకోవడం దేశ ప్రజల్లో బిజెపి పట్ల ప్రజలకు ఉన్న నమ్మకాన్ని రెట్టింపు చేసిందని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్లూరి పృథ్వీరాజ్, ఆళ్ళ తిరుపతి రెడ్డి, బండారి వినోద్, రెడ్డి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# కనకదుర్గ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హోమం, అన్నదానం

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలో కనకదుర్గ యువజన సంఘం ఆధ్వర్యంలో బస్టాండ్ సర్కిల్ వద్ద గల ప్రతిష్టిత దుర్గాభవానీ ఆలయంలో మహ హోమం, అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేయడంతో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. బుధవారం జరిగిన పవిత్రోత్సవానికి భక్తులు భారీగా తరలివచ్చారు. **హోమం వేడుక...**

హోమం, పవిత్ర అగ్ని ఆచారం, అత్యంత భక్తితో నిర్వహించారు. శాంతి, శ్రేయస్సు, సంతోషం కోసం ఆమె దైవిక ఆశీర్వాదాలను కోరుతూ అర్చకులు, భక్తులు దుర్గాభవానీ దేవికి ప్రార్ధనలు, నైవేద్యాలు సమర్పించారు. **-- ప్రత్యేక పూజలు....**అమ్మవారి దయను కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించడంతో ఆలయం కీర్తనలు, కీర్తనలతో ప్రతిధ్వనించింది. భక్తులు పూలు, పండ్లు, ఇతర నైవేద్యాలు సమర్పించి తమ భక్తిని చాటుకున్నారు. **-- అన్నదాన కార్యక్రమం....** దుర్గా భవాని అమ్మవారి పూజ అనంతరం అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంకు సంఘం కుల, మత, సామాజిక హోదాలకు అతీతంగా



వందలాది మంది భక్తులు అమ్మవారి ప్రసాదాలు స్వీకరించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో కనకదుర్గ యూత్ అసోసియేషన్ సభ్యులు, భక్తులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకురాళ్ళ ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగ వేడుకలు సంతోషాల మధ్య జరుపుకున్నారు. బతుకమ్మ వేడుకలను పురస్కరించుకోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని సర్వాంగా సుందరంగా అలంకరించారు. వివిధ రకాల పూలతో అందమైన బతుకమ్మలను పేర్చి మహిళా కాంగ్రెస్ నాయకురాళ్ళు బతుకమ్మలను పెట్టి వాటి చుట్టూ చేతులతో లయబద్ధంగా ఆడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బ్లాక్ కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు ఆలేటి సుశీల గాజులు, పూలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆలేటి సుశీల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షురాలు యేముల పుష్పలత, పూదరి రేణుక, కోడం రజిత, కడారి తిరుమల, మల్లీశ్వరి, మంద మంజుల, పుల్ల రాధ, చిదిరాల సునీత, సొల్లు సునీత, ఎండి. కరీమా, తోట



స్వప్న, రజిత, స్వరూప, రిబ్కా, నాయకులు కొల్లూరి కిరణ్ కుమార్, సొల్లు బాబు, మిడిదొడ్డి రాజు, ఉప్పరి శ్రీనివాస్ పటేల్, తాళ్ళపల్లి రమేష్, ఎర్ర రవీందర్, గంట కిరణ్ రెడ్డి, ఎండి. షాదీక్, ఎండి. రియాజ్ పాల్గొన్నారు.

## బోర్నపల్లిలో జంతు జనన నియంత్రణ కేంద్రం ప్రారంభం

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

వీధి కుక్కల బెడద తగ్గించడం కోసం మున్సిపల్ పరిధీలోని బోర్నపల్లిలో బుధవారం పశు వైద్యశాల ఆవరణలో జంతు జనన నియంత్రణ కేంద్రాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక ప్రారంభించారు. వీధి కుక్కల బెడద నియంత్రణ ఆపరేషన్లను నిర్వహించుటకు నూతనంగా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘ పాలకవర్గ సభ్యులు, కమీషనర్ సల్వాది సమ్మయ్య, కార్యాలయ మేనేజర్ ఆర్. భూపాల్ రెడ్డి, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ జి. సాంబరాజు, వార్డు అధికారులు, సానిటరీ ఇన్స్పెక్టర్ కిషన్ రావు, సానిటరీ జవాన్లు, పురపాలక సంఘ సిబ్బంది పాల్గొన్నారు.



## పిఆర్‌టియు స్టేట్ మహిళ అసోసియేట్ ప్రెసిడెంట్ గా రెండవసారి ఎన్నికైన జెట్టి రాధ

ఓదెల, ప్రభాత వార్త:

పిఆర్‌టియుటిఎస్ సంఘంలో స్టేట్ మహిళా అసోసియేట్ ప్రెసిడెంట్ గా రెండవ సారి జెట్టి రాధ ఎన్నిక య్యారు. ఉపాధ్యాయ వృత్తిని చేపట్టి పిఆర్‌టియు లో మండల మహిళా ఉపాధ్యక్షురాలి నుండి అంచలంచెలుగా ఎదిగి జిల్లా, స్టేట్ మహిళ అసోసియేట్ ప్రెసిడెంట్ గా ఎన్నికయ్యారు. ఆమె సంఘంలో 37 సంవత్సరాలుగా ఉపాధ్యాయ



హక్కుల గూర్చి ఎన్నో పోరాటాలు, ధర్నాలు చేసినందుకు గాను రెండవసారి తమకు అవకాశం కల్పించిన జిల్లా అధ్యక్షులు కర్రు సురేష్, ప్రధాన కార్యదర్శి గుండు కృష్ణమూర్తికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆమె ప్రస్తుతం ఓదెల మండలం ఇందుర్తిలో ఎంపి యుపిఎస్ హెచ్ఎంగా విధులు నిర్వహిస్తున్నారు. సంఘం బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని ఆమె ఈ సందర్భంగా తెలిపారు.




# బతుకమ్మ ఏర్పాట్లకు సర్వం సిద్ధం

జమ్మికుంట, ప్రభాత వార్త:




జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో సద్దుల బతుకమ్మ పండుగ ఏర్పాట్లను జమ్మికుంట మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, మున్సిపల్ కమీషనర్ ఎండి. ఆయాజ్ ఆధ్వర్యంలో సర్వం సిద్ధం చేశారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయానికి నిలయంగా ప్రకృతి ప్రసాదించిన పూలను దేవతలుగా పూజించే పండుగ బతుకమ్మ పండుగ అని వారు అన్నారు. ఆడపడుచులకు, మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలకుండా లైటింగ్, తాగునీటి సౌకర్యం అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దళిత బంధు పథకాన్ని వెంటనే విడుదల చేసి లబ్ధిదారులకు ఆర్ధికంగా ఆడుకోండి

### దళిత రత్న అవార్డు గ్రహీత ప్రభు

జమ్మికుంట, ప్రభాత వార్త:

హుజురాబాద్ నియోజక వర్గంలో దళితులకు రెండో విడత రాని లబ్ధిదారులకు వెంటనే దళిత బంధు నిధులు విడుదల చేయాలని రాష్ట్ర ఎస్‌సి కార్పొరేషన్ చైర్మన్ నాగారిగారి ప్రీతం ను హైదరాబాద్ లోని డిఎస్ఎస్ భవన్ లోని తమ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి దళిత బంధు రెండవ విడత నిధులు విడుదల చేయాలని దళిత రత్న అవార్డు గ్రహీత అంబాల ప్రభాకర్ (ప్రభు) కోరారు.



# వరద కాలువ మట్టి రవాణాను అరికట్టాలి

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండలంకు చెందిన వరద కాలువ మట్టిని ఇతర ప్రాంతాలకు తరలించడం నిలిపివేయాలని కోరుతూ మాదిగ హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు దొనకంటి రమేష్ కోరారు. మండల పరిధీలోని వరద కాలువకు చెందిన మట్టిని మండలానికి చెందిన అవసరాలకు కాకుండా ఇతర ప్రాంతాలకు రవాణా చేయడం సరికాదని అన్నారు. నామమాత్రపు ఛలాన్లతో అక్రమంగా మట్టిని రవాణా చేస్తూ అమ్ముకుంటున్నారని, అధికారుల పేరు చెప్పి ప్రజాప్రతినిధుల అండతో కొందరు అక్రమ రవాణా చేస్తున్న పట్టించుకోవడం లేదని ఇప్పటికైనా మండలానికి చెందిన వరద కాలువ మట్టిని పరిరక్షించి ఇతర ప్రాంతాలకు రవాణాను నిలిపివేయాలని ఆయన కోరారు. ఈ మేరకు మల్యాల తహాశీల్దార్ కి వినతి పత్రం అందజేసినట్లు రమేష్ తెలిపారు.

# సుప్రీంకోర్టుకు విరుద్ధంగా సిఎం రేవంత్‌రెడ్డి వ్యవహరిస్తున్నారు

## -ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండా డిఎస్సీ నియామకాలు చేపట్టడాన్ని ఖండించిన ఎమ్మార్పిఎస్ నాయకులు

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా కేంద్రంలో ఎమ్మార్పిఎస్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ సుప్రీంకోర్టుకు విరుద్ధంగా సిఎం రేవంత్‌రెడ్డి వ్యవహరిస్తున్నారు. సుప్రీంకోర్టు ఆగస్టు 1వ తేదిన ఇచ్చిన ఎస్సీ వర్గీకరణ తీర్పుకు సిఎం రేవంత్‌రెడ్డి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. ఎస్సీ వర్గీకరణ చేసే హక్కు రాష్ట్ర ప్రభుత్వానికి ఉం దని సుప్రీంకోర్టు చెప్పింది ఆతీర్పు వెలుబడిన వెంటనే సిఎం రేవంత్‌రెడ్డి స్పందిం చారని అందరికన్నా ముం దు తీర్పును స్వాగతించారు. నేడు దానికి విరుద్ధంగా డిఎస్సీ ఫలితాలు విడుదల చేశారు. వర్గీకరణ విష యంలో ఎందుక నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రశ్నించారు. పంజాబ్, తమిళనాడు ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై వ్యతిరేకంగా తహశీల్‌చౌరస్తా అంబేద్కర్ సెంటర్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు నల్ల జెండాలతో పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ నిర్వహించారు. జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏవోకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు దుమాల గంగారాం, ఎమ్మార్పిఎస్ జిల్లా అధ్యక్షులు సురుగు శ్రీనివాస్, జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చేటుపల్లి లక్ష్మణ్, ఉపాధ్యాక్షులు బోనగిరి కిషన్, జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జీ నక్క సతీష్, కో ఇంచార్జీ పొడేటి సునీల్, జిల్లా కార్యదర్శి కొల్లూరి సురేంధర్, సీనియర్ నాయకులు బాలే శంకర్, వారణాసి తిరుపాలయ్య, సంగేపు ముత్యం, తదితరులు పాల్గొన్నారు.



## అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించిన నరసింహయాదవ్

జూలపల్లి,ప్రభాతవార్త :



దుర్గాదేవి శరన్నరాత్రి ఉత్సవాలలో భాగంగా జూలపల్లి మండల కేంద్రంలో బుధవారం రోజున శ్రీ రావుల మల్లికార్జునస్వామి ఆలయ మండపంలో నెలకొల్పిన దుర్గామాత అమ్మవారిని జూలపల్లి మాజీ సర్పంచ్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు దారబోయిన నరసింహయాదవ్ దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. జూలపల్లి మండల ప్రజలు ఆయురారోగ్యాలతో, పాడి పంటలు బాగా పండి సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జూలపల్లి సింగిల్ విండో చైర్మన్ కొంజర్ల వెంకటయ్య, మాజీ ఎంపీపీ రమాదేవి రాంగోపాల్‌రెడ్డి, పెద్దపల్లి మాజీ ఎంపీపీ సునీత రాజేందర్‌యాదవ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొమ్మ పోచాలు, సింగిల్ విండో డైరెక్టర్ కొమ్మ ఐలయ్య, మాజీ ఎంపీటీసీ మమత ప్రదీప్, అబ్బాపూర్ మాజీ ఎంపీటీసీ దండే వెంకటేశం, మాజీ ఉపసర్పంచ్ కొప్పుల మహేష్, ఆడువాల తిరుపతి, కొమ్ము సంపత్, బండి స్వామి, మల్లెత్తుల కనుకయ్య, బండి రాజిరెడ్డి, మెండే మల్లేశం, మేర శ్రీనివాస్, బాణాల కొమురయ్య, మల్లెత్తుల నర్సయ్య, నాడెం శ్రీధర్, వేంసాని కొమురయ్య, అమ్మవారి దీక్షపరులు, దుర్గామాత కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్‌కు పండుగ సెలవులు

తిరుమలగిరి 09 ప్రభాతవార్త

తిరుమలగిరి మార్కెట్‌కు వరుసగా నాలుగు రోజుల పాటు సెలవులు వచ్చాయని రైతు సోదరులు మారె ్కట్‌కు ఎవరు దాన్యం తీసుక రావద్దని మార్కెట్ కార్యదర్శి శ్రీధర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తేది 10న గురువారం రోజు దుర్గాష్టమి (సద్దుల బతుకమ్మ) సెలవు. తేది 11న శుక్రవారం మహా నవమి సందర్భంగా సెలవు. తేది 12న శనివారం రోజు దసరా పండుగ సందర్భంగా సెలవు. తేది 13న ఆదివారం రోజు వారాంతపు సెలవు. వరుసగా నాలుగు రోజులు మార్కెట్ యార్డుకు సెలవులు ఉన్నందున మార్కెట్ యార్డు గేటు తీయబడదని సెలవు రోజులలో రైతు సోదరులు మార్కెట్ యార్డుకు ఏలాంటి సరుకులు తీసుకరాకుండా చూసుకునే బాధ్యత ప్రతి కమిషన్ దారునిపై ఉందని తెలిపారు.

## ఎరువుల దాకాణాలు తనిఖీ చేసిన అధికారులు

కసముద్రం, అక్టోబర్ 9, ప్రభాతవార్త



మండలంలోని వివిధ గ్రామాల్లో నిర్వహిస్తున్న ఎరువుల దుకాణాలను, ఒక పిఎసిఎస్ గోదామును వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు అజ్మీర శ్రీనివాసరావు, మండల వ్యవసాయాధికారి బి వెంకన్నలు బుధవారం తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ధనసరి పిఎసిఎస్ గోదాంను సందర్శించిన అధికారులు అక్కడి ఎరువుల నిల్వలను పరిశీలించారు. స్టాకు రిజిష్టర్లు, ఇన్వాయిస్‌లు, ఇ పాస్ యంత్రాలను తనిఖీ చేసారు. కేసముద్రం, ధనసరి, పెనుగొండ గ్రామాల్లోని ఎరువుల విక్రయ కేంద్రాలను కూడా అధికారులు సందర్శించి తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా డీలర్లకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేసారు. స్టాకు రిజష్టర్లలోని వివరాలతో గిడ్డంగి నిల్వలు, ఇపాస్ యంత్రాల నిల్వలు సరిపోయేలా చూసుకోవాలన్నారు. ఆధార్ కార్డులను పరిశీలించిన తర్వాతనే రైతులకు ఎరువులు విక్రయించాలన్నారు. ఈ సీజన్‌కు సరిపడా యూరియాతో పాటు ఇతర ఎరువులు అందుబాటులో ఉంచాలని అన్నారు. ప్రతి డీలరు ప్రతిరోజు తమ వద్ద ఉన్న ఎరువుల నిల్వల వివరాలను మండల వ్యవసాయాధికారికి అందజేయాలని ఆదేశించారు. నియమ నిబంధనలు ఉల్లంఘించి వ్యవహరించే డీలర్లపై ఎరువుల చట్టం ప్రకారం శాఖాపరమైన చర్యలు చేపడతామన్నారు. ఈ తనిఖీల్లో వీరి వెంట ఎఇవోలు సాయిచరణ్, రాజేందర్‌లు ఉన్నారు.

## పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలి

దుగ్గొండి, అక్టోబర్ 9, ప్రభాతవార్త

ప్లాస్టిక్‌ను నివారించి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని యూత్ ఫర్ స్వచ్ భారత్ వ్యవస్థాపకుడు దుగ్గొండి అధ్యక్షుడు శానబోయిన రాజ్‌కుమార్ అన్నారు. మండలంలోని బందంపల్లి గ్రామంలో గురువారం దేవీనవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా మండపం వద్ద యువకులకు, మహిళలకు సంచులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు చేయి చేయి కలిపి ప్లాస్టిక్‌ను తరిమివేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నగబోయిన తిరుపతి, రవి, కృష్ణ, కట్టయ్య తదితరులు పాల్గొన్నారు.



# పెద్దపల్లి వార్త



పెద్దపల్లి, ఎలిగేడు, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, కొత్తపల్లి, కొలనూర్, జూలపల్లి, కాల్వశ్రీరాంపుర్, గోదావరిఖని, అనంతారం, పాలకుర్తి, యైటింక్లైన్ కాలనీ

## కొనసాగుతున్న నవరాత్రుల పూజలు

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



మండలంలోని పెగడపల్లి తెనుగుపల్లిలో ప్రతిష్టించిన దుర్గామాత శరన్నవరాత్రులు ఘనంగా కొనసాగుతున్నాయి. ఏడవరోజు సందర్భంగా అమ్మవారు సరస్వతిదేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. అనంతరం మండపం వద్ద సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. పూజా వేడుకల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ పూజా వేడుకల్లో మాజీ ఎంపీపీ నూనెటి సంపత్, మాజీ జడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గొడుగు రాజకొమురయ్య పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు ఈర్ల శ్రీనివాస్, కొట్టే రవవి, ఆరెల్లి రమేష్, వీరగోని సదయ్య, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## గుడాటి రెడ్డి రైతు సంఘం అధ్యక్షుడిగా ఏలేటి

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఎలిగేడు మండలం లాలపల్లి గ్రామంలోని గుడాటి రెడ్డి రైతు సంఘం అధ్యక్షుడిగా ఎలిగేడు సింగిల్ విండో డైరెక్టర్ ఏలేటి వెంకట్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వైస్ ప్రెసిడెంట్‌గా సింగిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, కోశాధికారిగా బద్దం తిరుపతిరెడ్డి, కార్యవర్గ సభ్యులుగా ముత్యాల తిరుపతిరెడ్డి, యాళ్ల మల్లారెడ్డి, గుర్రం రాఘవరెడ్డి, కోమటిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి, రామిరెడ్డి, గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, కొప్పెర ముత్యంరెడ్డి, గడ్డం మల్లారెడ్డి, ఏలేటి మల్లారెడ్డిలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు వెంకటరెడ్డి మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగిన ముందుండి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. నాపై నమ్మకంతో అధ్యక్షుడిగా ఎన్నుకున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీ సరస్వతి దేవి అవతారంగా అమ్మవారు

ఎలిగేడు,ప్రభాతవార్త :



దుర్గామాతదేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన దుర్గామాత వేడుకల్లో బుధవారం అమ్మవారు సర్వస్వతిదేవి అవతారంగా భక్తులకు దర్శనం ఇచ్చారు. మహిళలు పెద్ద ఎత్తున అమ్మవారిని దర్శించుకుని మొక్కుల్ని చెల్లించుకున్నారు. భక్తులు అమ్మవారికి 101 నైవేద్యాలు సమర్పించారు. భక్తులు భవానీ దీక్షపరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబంలో మెరిసిన విద్య కుసుమం

- డిఎస్సీలో ఉద్యోగం పొందిన అడిగొప్పుల రవళి
- తల్లి బీడి కార్మికురాలు, తండ్రి సైకిల్‌మెకానిక్
- పట్టుదలతో ఉద్యోగం సంపాదించిన రవళి

**చొప్పదండి ప్రభాతవార్త:** ఆ కుటుంబం చేనేత కుటుంబం చేనేత బతుకులు అంతంతా మాత్రంగా ఉన్నాయి. తల్లి బీడి కార్మికురాలిగా బీడిలను చుట్టగా తండ్రి సైకిల్ మెకానిక్‌గా పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. ఈ మేరకు చొప్పదండి పట్టణానికి చెందిన అడిగొప్పుల రాజేశ్వరి రాజేశం దంపతుల కూతురు అడిగొప్పుల రవళి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన డిఎస్సీలో జిల్లా స్థాయిలో అత్యంత ప్రతిభ కనబర్చి ఉద్యోగం సంపాదించింది. ఈమేరకు హైద్రాబాద్‌లోని లాల్‌బాహదూర్ స్టేడియంలో నిర్వహించిన ఉపాధ్యాయ నియామక పత్రాలను ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నుండి అందుకున్నారు. అదంపతులకు ముగ్గురు కూతుళ్లు, పెద్దకూతురు శ్వేత, రెండవ కూతురు ప్రియాంక, మూడవ కూతురు రవళి ఈ ముగ్గురిని ఆ దంపతులు బీడిలు చుడుతూ సైకిల్ మెకానిక్ పనులు చేస్తూ కష్టాల కడలిలో సంసార సారగాన్ని ఇదుతున్నారు. పెద్దకూతురు శ్వేతకు, రెండవ కూతురు ప్రియాంకకు కష్టపడి పెళ్లిల్లు చేశారు. చిన్న కూతురుఅడిగొప్పుల రవళి మాత్రం తను తప్పకుండా ఉద్యోగం సాధిస్తానని పట్టుదలతో ఉంది. ఇంట్లో పెళ్లి చేస్తామనేఅలోచనలు ఉన్న నేను ఉద్యోగం సంపాదించి మీకు చేదోడు, వాదోడుగా ఉంటానని ఆ తల్లిదండ్రులకు భరోసా కల్పించింది. అదే సంకల్ప బలంతో ముందడుగువేసింది. చొప్పదండి పట్టణంలోని శారద విద్యాలయంలో 10వ తరగతి వరకు పూర్తి చేసి ఇంటర్మీడియట్ కరీంనగర్‌లో చదివింది. అనంతరం డి.ఎడ్. పరీక్ష రాసి జిల్లా స్థాయిలో ర్యాంకు సంపాదించి ఉచిత ప్రవేశాన్ని పొందింది. అనంతరం




తన ఉపాధ్యాయుల సహకారంతో సలహాలతో తనలోని మొక్కవోని దీక్షతో ఉద్యోగాన్ని సాదించాలనే తపనతో రోజుకు పదహారు గంటలకు పైగా చదివి ఉద్యోగ సాధనలో విజయాన్ని సాధించింది. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన డి.ఎస్సీలో జిల్లా స్థాయిలో ఎస్‌జిటి విభాగంలో 49వ ర్యాంకు సాదించింది. 1:3లో ఎంపికై ఎస్‌జిటి ఉపాధ్యాయునిగా బుధవారం నియామక పత్రాన్ని అందుకుంది. ఈ సందర్భంగా అడిగొప్పుల రవళి మాట్లాడుతూ తన తల్లిదండ్రులు కష్టపడి చదివిస్తున్నారని నేను వారికి చేదోడు వాదోడుగా ఉండాలనే సంకల్పంతో ఉద్యోగాన్ని సాధించి జన్మనిచ్చిన తల్లిదండ్రుల కళ్లల్లో విద్య నేర్పిన ఉపాధ్యాయులలో సంతోషాన్ని చూడాలనే సంకల్పంతో విద్యరంగంలో రాణించాలని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగానికి ఎంపిక కావడం పట్ల చాలా అనందంగా ఉందని అన్నారు. ప్రతి ఒక్కరూ పోటి ప్రపంచంలో నెగ్గాలంటే ప్రణాళిక బద్దంగా చదువుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా చొప్పదండి పట్టణానికి చెందిన పలువురు ప్రత్యేకంగా అభినందించారు.

# క్రీడలతో ఒత్తిడి దూరం

-ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

- గంజాయి రహిత తెలంగాణ రాష్ట్రంగా తయారు చేయడమే లక్ష్యంగా చర్యలు



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త** క్రీడలతో ఒత్తిడి దూరం అవుతుందని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే అది శ్రీనివాస్ అన్నారు. బుధవారం మినిస్టేడియంలో పోలీస్ శాఖ ఎస్పి అఖిల్ మహజన్ అద్వర్యంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న వార్షిక క్రీడ సంబరాలు ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ప్రభుత్వ విప్ అధి శ్రీనివాస్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝ హాజరయ్యరు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ రాబోయే బతుకమ్మ దసరా పండుగా సందర్భంగా మహిళలకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు .క్రీడ పోటల నిర్వహణ వల్ల మానసిక ఉల్లాసంతో పాటు ఇతర ప్రాంతాల ప్రజలతో స్నేహభావం పెరగడానికి ఉపయోగపడుతుందని అన్నారు. క్రీడలు అంటే ప్రత్యేక ఆసక్తితో వాలీబాల్ పోటీలలో పాల్గొని బహుమతులను సైతం సాధించావని ప్రభుత్వ విప్ తెలిపారు.యువత కబడ్డీ కొకో వాలీబాల్ మెదలగు అన్ని రకాల క్రీడల వైపు ఆసక్తి చూపించాలని అన్నారు. పోలీస్ శాఖ మూడు రోజుల పాటు క్రీడ పోటీలు నిర్వహించడం అభినందనీయం అని అన్నారు. ప్రతి నిత్యం శాంతి భద్రతల పరిరక్షణ కొసం కృషజ చేసే పోలీస్ అధికారులకు సిబ్బందికి ఇటువంటి క్రీడ పోటీలు ఒత్తిడి తగ్గిస్తాయని అన్నారు.క్రీడా పోటీల నిర్వహణ వల్ల పోలీసు అధికారులు రెట్టించిన ఉత్సాహంతో విధులు నిర్వహిస్తారని అన్నారు. యువత సన్మార్గంలో నడిచేందుకు గంజాయి రహిత రాష్ట్రంగా తయారు చేసేందుకు సిఎం రూపొందించిన ప్రణాళికలను పోలీసు అధికారులు క్షేత్ర స్థాయిలో పక్కాగా అమలు చేయాలని అన్నారు. మాదక ద్రవ్యాలకు బానిసలుగా మారిన వ్యక్తులను కౌన్సిలింగ్ ద్వారా మర్పే దిశగా చర్యలు తీసుకోవాలని అన్నారు.2036 ఒలంపిక్స్ నాటికి తెలంగాణ నుంచి పతకాలు సాధించాలని ఎలక్షన్‌కు ప్రభుత్వం క్రీడ జ్యోతి పాలసి తయారు చేస్తుందని అన్నారు. గచ్చిబౌలి స్టేడియంలో స్పోర్ట్స్ యూనివర్సిటికి ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు.నిఘ నేత్రాల ద్వారా శాంతి భద్రతలను మరింత పటిష్టం చేస్తున్నామని అన్నారు. విజేతలకు ట్రోఫిలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ఏఎస్పి శేషాద్రిని రెడ్డి, అదనపు ఎస్పి చంద్రయ్య, డిఎస్పి చంద్రశేఖర్, సిఐలు తదితరులు పాల్గొన్నారు.

## చొప్పదండి వార్త

## జ్ఞాన సరస్వతి ఆలయంలో ఘనంగా సామూహిక అక్షరాభ్యాసాలు

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో బుధవారం ఘనంగా సామూహిక అక్షరాభ్యాసాలను నిర్వహించారు. ఈ మేరకు ఆలయ ప్రధానార్చకులు సింహచలం జగన్‌మోహన్‌స్వామి, శ్రీబాష్యం నవీన్‌కుమార్‌లు వేద మంత్రాల సాక్షిగా సామూహిక అక్షరాభ్యాసాలను నిర్వహిస్తూ అక్షర శ్రీకారానికి శ్రీకారం చుట్టారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గోని అమ్మవారి కృపకు పాత్రులు అయినారు.

## ప్రపంచ తెలుగు రచయితల సంఘం నుండి కవికి ఆహ్వానం

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండలం గాగిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన ప్రముఖ రచయిత, కవి, గాయకుడైన కల్వల రాజశేఖర్‌రెడ్డికి విజయవాడ వేదికగా డిసెంబర్ నెలలో 28,29 తేదీల్లో జరగబోయే ప్రపంచ తెలుగు రచయితల సంఘం, కృష్ణ రచయితల సంఘం ఆధ్వర్యంలో జరపనున్న కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానం అందినట్లు బుధవారం రోజున రాజశేఖర్‌రెడ్డి ప్రభాతవార్తకు తెలిపారు. ఈ సందర్భంగా తాజా, మాజీ ప్రజాప్రతినిధులు సన్నీల్ల వెంకటేష్, అన్నాడి మల్లిఖార్జున్‌రెడ్డి, కోమటిరెడ్డి చంద్రకల, గ్రామస్తులు, అభిమానులు, స్నేహితులు తదితరులు రాజశేఖర్‌రెడ్డిని అభినందించారు.

## ప్రాణాలు పోతున్నా పట్టించుకోరా....?

నవాబుపేటలో నిర్లక్ష్యం తాండవిస్తోంది

**చిగురుమామిడి, ప్రభాతవార్త**



చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామంలో నిర్లక్ష్యం తాండవిస్తోంది. అధికారులు, పంచాయితీ కార్యదర్శి, సిబ్బంది పట్టించుకోవడం లేదనడానికి పై చిత్రంలో ఉన్న దృశ్యాలే ఇందుకు కారణం. రోడ్డుకు మధ్యలో ఉన్న మిషన్ భగీరథ గేట్ వాల్ పై కప్పు ఎత్తుగా ఉంచి రోడ్డు వేసిన సమయంలో అలానే ఉంచి వదిలి వేశారని ఫలితంగా రాత్రి సమయాల్లో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనదారులు ప్రభాతవార్తతో అంటున్నారు. సరిగ్గా రోడ్డు ఎత్తు ప్రకారం వాటర్ గేట్‌వాల్ ఎగుడు దిగుడు లేకుండా చూడాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వదిలి వేయడంతో గేట్‌వాల్ ఎత్తు కావడం వలన దాని మీద వాహన దారులు నిత్యం పడి గాయాల బారిన పడుతున్నట్లు స్థానికులు తెలుపుతున్నారు. అధికారులు ఇప్పటికైనా ప్రమాదకరంగా మారిన మిషన్ భగీరథ గేట్ వాల్‌ను సరిచేసి గ్రామస్తుల, వాహనదారుల ప్రాణాలను కాపాడాలని నవాబుపేట గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## దళిత హక్కుల పోరాట సమితి మండల కార్యవర్గం ఎన్నిక

పెగడపల్లి- ప్రభాతవార్త :



మండల కేంద్రంలో బుధవారం దళిత హక్కుల పోరాట సమితి మండల కార్యవర్గాన్ని జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్ అధ్వర్యంలో ఎన్నిక జరిగింది. మండల కన్వీనర్‌గా బొమ్మెన పురుషోత్తం, కో కన్వీనర్‌లుగా సుంకె ప్రకాష్, దీకొండ రాజు, కమిటి కార్యవర్గ సభ్యులుగా కల్లెపెల్లి సుధాకర్, కొత్తూరి హరికృష్ణ, ఆత్మకూరి రాజేశం, కొత్తూరి గోఫి, జంగిలి నరేష్, గశికంటి వేణు, సామర్ల అంజయ్య, చిలుక నర్సయ్య, మల్యాల అంజయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రాచర్ల సురేష్, ధర్మపురి నియోజకవర్గ కన్వీనర్ శనిగారపు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్

పెగడపల్లి- ప్రభాతవార్త :



దేవి నవరాత్రుల సందర్భంగా మండలంలోని బతికపల్లి, నందగిరి, ఐతపల్లి గ్రామాలలో దుర్గమాతాను ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ బుధవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ధర్మపురి నియోజకవర్గ ప్రజలు, తెలంగాణ ప్రజలు సీఎం రేవంత్ రెడ్డి పాలనలో సుఖ సంతోషా లతో ఉండాలని అమ్మవారికి కోరుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటి వారు విప్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర రాములుగౌడ్, నాయకులు తాటిపర్తి శోభ రాణి, ఒరుగల శ్రీనివాస్, మద్దెల సుధీర్, తాటిపర్తి ప్రభాకర్ రెడ్డి, పూసాల తిరుపతి, సింగసాని స్వామి, తడగొండ రాజు, గాజుల గంగమల్లేశం, రాకేష్, చెట్ల కిషన్, సుంకె

# మున్సిపల్ అభివృద్ధి పనులను వెంటనే పూర్తిచేయాలి

**-జిల్లా కలెక్టర్**

**అద్వైత్‌కుమార్‌సింగ్**



మహబూబాబాద్,అక్టోబర్9,(ప్రభాతవార్త): మున్సిపల్ పరిధిలో అభివృద్ధి పనులను వెంటనే పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలో జరుగుతున్న అంతర్గత అభివృద్ధి పనులు, సెంట్రింగ్ సిస్టం, డివైడర్స్, మున్సిపల్ కార్యాలయ భవనాలు తదితర పనులను సత్వరమే పూర్తిచేయాలన్నారు. ఎల్ఆర్ఎస్ ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీంలో ధరఖాస్తు చేసుకున్న ధరఖాస్తు దారులను మున్సిపల్, పంచాయతీరాజ్, ఇరిగేషన్, రెవెన్యూ, ప్రత్యేక బృందాలు కలసి క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం అనుమతులు మంజూరు చేయాలని సూచించారు. ఇంటి పన్ను, ట్రేడ్ లైసెన్స్, వాణిజ్యపు పన్ను, తదితర మార్గాల ద్వారా వచ్చే పన్నులను వందశాతం వసూలు చేసి జిల్లా అభివృద్ధికి కృషిచేయాలని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్లు నోముల రవీందర్, శాంతికుమార్, నరేష్‌రెడ్డి, వెంకటస్వామి, జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ కిరణ్‌కుమార్, డిఈ ఉపేందర్, డిటిపిసి సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు నాణ్యమైన విత్తనాలు అదించాలి

**-జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల**



మరిపెడ,అక్టోబర్9,(ప్రభాతవార్త): రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు విక్రయించాలని జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల అన్నారు. బుధవారం మున్సిపాలిటి కేంద్రంలోని భార్గవ్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో వారు మాట్లాడుతూ దేశానికి వెన్నుముక లాంటి రైతులను మోసం చేయడం సరికాదన్నారు. రైతులకు ఎం.ఆర్.పి ధరలకే మందులను విక్రయించాలన్నారు. తప్పనిసరిగా రైతులకు బిల్లులు అందజేయాలని స్టాక్ రిజిస్టర్‌లో అమ్మకం, కొనుగోలు స్టాక్ ఉండేలా చూడాలన్నారు. కాలంచెల్లిన విత్తనాలు, క్రిమిసంహారక మందులు విక్రయిస్తే అట్టి వ్యాపారస్థులపై శాఖపరమైన చర్యలు తీసుకొని లైసెన్స్‌లను రద్దు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎడి, ఎవో, డివిజన్ పరిధిలోని ఫర్టిలైజర్ అండ్ ఫస్టిసైడ్స్ దుకాణదారులు పాల్గొన్నారు.

# ప్రజలకు నమ్మకం కలిగించేలా సేవలందించాలి

**-జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్**



మరిపెడ,అక్టోబర్9,(ప్రభాతవార్త): ప్రజలకు నమ్మకం కలిగించేలా పోలీసులు ప్రవర్తించి బాధితులకు సత్వర న్యాయం చేయాలని జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్ కేకన్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. పలు రికార్డులను క్షున్నంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. నూతనంగా నిర్మిస్తున్న పోలీస్ స్టేషన్ పనులు త్వరితగతిన పూర్తిచేసి ఉపయోగంలోకి తేవాలన్నారు. పోలీస్ స్టేషన్‌లో బాధితులకు న్యాయం జరిగేలా లాండ్ ఆర్డర్‌ను ఉపయోగించాలన్నారు. ఖమ్మం, మహబూబాబాద్, సూర్యాపేట జిల్లల సరిహద్దులో మరిపెడ ఉన్నందున ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. రాత్రి వేళల్లో తప్పనిసరిగా పెట్రోలింగ్ నిర్వహించాలన్నారు. వివాదాత్మక గ్రామాల్లో ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. వారి వెంట పోలీస్ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# కొడుకుకు తలకొరివి పెట్టిన తల్లి



బయ్యారం,అక్టోబర్9,(ప్రభాతవార్త): మండలంలో మూడుపదుల వయసులో యువత తల్లిదండ్రులను పోషించల్సిన వారు మద్యానికి భానిసై అనేకమంది తనువు చాలిస్తున్నారు. వివరాల్లోకి వెళితె మండల కేంద్రంలోని కాకతీయ నగర్‌లో చెన్నబోయిన మల్లయ్య(33) అనారోగ్యంతో బుధవారం మృతచెందాడు. కుమారునికి తల్లి తలకొరవి పెట్టడంతో అది చూసిన స్థానికులు కంటతడి పెట్టారు. కొడుకే తనకు తలకొరవి పెట్టాల్సింది పోయి నేను తలకొరివి పెట్టే దుస్తితి వచ్చిందని ఆ తల్లి బోరున విలపించడంతో అక్కడకు వచ్చిన వారు విలపించారు. గుడుంబాకు బానిసై నిత్యం మత్తులో ఉండడంతో గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మరణించినట్లు స్థానికులు తెలిపారు. దీంతో ఆ కుటుంబంలో విషాదచాయలు అలుముకున్నాయి.

# చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం



మహబూబాబాద్ నెహ్రూసెంటర్,అక్టోబర్9,(ప్రభాతవార్త): శ్రీవాసవి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. కామదేను గోశాల రజాలిపేట వారి ఆధ్వర్యంలో సరస్వతిదేవి జన్మ నక్షత్రం మూలా నక్షత్రం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అమ్మవారి స్వరూపాలుగా భావించే మహిళలు పారిశుద్ధ కార్మికులుగా తమ సేవలందిస్తున్న 50మంది మున్సిపల్ కార్మికులకు చీరలు, పసుపు కుంకుమ, పూలు, పండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవి సేవా ట్రస్ట్ అధ్యక్షుడు గర్రెపల్లి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి గోపు రాము, సోమ శ్రీనివాస్, బోనగిరి లక్ష్మీనారాయణ, కామేశ్వర్‌రావు, వేణుగోపాల్, శ్రీనివాసులు, వెంకటయ్య, ప్రదీప్, వెంకటేశ్వర్లు, శ్రీను, రాము, వెంకన్న, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఘనంగా దుర్గామాత పూజలు



కురవి,అక్టోబర్9,(ప్రభాతవార్త): మండలకేంద్రంలోని క్రీడా మైదానంలో యువత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఏడవ రోజు మూల నక్షత్రాన్ని పురస్కరించుకొని అమ్మవారు సరస్వతిదేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా పండితులు సాంబయ్య ఆధ్వర్యంలో లక్ష్మి గణపతి రుద్రదేవి హోమాలు శాస్త్రోయుక్తంగా నిర్వహించారు. గ్రామప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఈ హోమాలు నిర్వహించినట్లు నిర్వహకులు తెలిపారు. అదేవిధంగా నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మూడురోజుల పాటు క్రీడామైదానంలో క్రికెట్ పోటీలు ఉంటాయని భక్తులు అధికసంఖ్యలో పాల్గొనాలని నిర్వహకులు తెలిపారు.

# తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ

**-కలెక్టరేట్‌లో బతుకమ్మ వేడుకలు**

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

మహబూబాబాద్,అక్టోబర్9,(ప్రభాతవార్త): తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. బతుకమ్మ పర్వదినాన్ని పురస్కరించుకొని బుదవారం కలెక్టరేట్‌లో బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ దేశంలో పూలను పూజించే ఏకైక పండుగ బతుకమ్మ అన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో పండుగ జరుపుకోవాలని కోరారు. అనంతరం ఉత్తమ బతుకమ్మ ప్రతిమలకు బహుమతులు ప్రధానం చేశారు. మొదటి బహుమతి డిఆర్‌డివో శాఖ, రెండవ బహుమతి వైద్యఆరోగ్యశాఖ, మూడవ బహుమతి మెప్మా పిడి బి.విజయ, నాలుగో బహుమతి స్త్రీ సంక్షేమశాఖ, ఐదవ బహుమతి తెలంగాణ సంస్కృతిక సారథి, సమాచార శాఖ, రెవెన్యూ శాఖలకు బహుమతులను ప్రధానం చేశారు. అధనపు కలెక్టర్‌లు లెనిన్‌వత్సల్‌టోప్పో, డేవిడ్, డిపిఆర్‌వో రాజేంద్రప్రసాద్, ఆయా శాఖల మహిళా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# విద్యుత్ సబ్‌స్టేషన్‌కై స్థల పరిశీలన



బయ్యారం,అక్టోబర్9,(ప్రభాతవార్త): మండలంలోని రామచంద్రాపురం విద్యుత్ సబ్‌స్టేషన్ కోసం గతంలో అధికారులు స్థల పరిశీలన చేశారు. సబ్‌స్టేషన్ నిర్మాణం కొరకు అట్టి స్థలం అణువుగా లేదని విద్యుత్ అధికారి ఎస్.ఈ రెవెన్యూ అధికారులకు తెలిపారు. దీంతో బుధవారం రెవెన్యూ అధనపు కలెక్టర్ డేవిడ్ రామచంద్రాపురం రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్ 60/1లో 33/11 కేవి సబ్‌స్టేషన్ కోసం స్థల పరిశీలన చేసినట్లు తహశీల్దార్లు విజయ తెలిపారు. సొసైటి చైర్మన్ మధుకర్‌రెడ్డి, సర్వేయర్ శివయ్య, ఎఈ సుమన్, గణేష్, మంగిలాల్, కృష్ణ పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ బాలికా దినోత్సవం



కురవి,అక్టోబర్9,(ప్రభాతవార్త): అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం మండలకేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపిడివో వీరబాబు మాట్లాడుతూ ప్రపంచ బాలికా దినోత్సవం సందర్భంగా యుక్త వయసు బాలికలకు పోటీలు నిర్వహించి అనంతరం బహుమతులు అందజేశారు. బాలికలకు సంబందించి తీసుకోవాల్సిన రక్షణ చర్యలపై వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సతీష్, తహశీల్దారు సునిల్‌రెడ్డి, ఎంపివో గొసిద్దున్, పంచాయతీ కార్యదర్శి విజయలక్ష్మి, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# త్వరలో నిరుద్యోగుల కోసం ఆన్‌లైన్‌లో ఉచిత కోచింగ్ ప్రారంభిస్తా

**- నిరుద్యోగుల సమస్యల సాధనకోసం నిరంతరం కృషి**
**- ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్‌అధినేత నరేందర్‌రెడ్డి**

మంథని – ప్రభాతవార్త



నిరుద్యోగులకు ఉపయోగ పడేవిధంగా పోటీపరీక్షలకు అనుకూలంగా ఉండే విధంగా రానున్న దీపావళి నుండి ఉచిత ఆన్‌లైన్ కోచింగ్ ప్రారంభించటంతో పాటు ఉచిత స్టడీ మెటీరీయల్‌ను అంది స్తామని అదేవిదంగా నిరు ద్యోగుల సమస్యల సాధనకోసం కృషిచేస్తామని ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, కరీంనగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అదినేత నరేందర్‌రెడ్డి తెలిపారు. బుధవారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గ్రాడ్యుయేట్ నిరుద్యోగుల సమస్యల కోసం కృషిచేస్తానని తెలంగాణలో నిరుద్యోగుల కోసం ఉచితంగా ఆన్‌లైన్ సేవలను ప్రారంభిస్తామన్నారు. రాష్ట్రంలో విద్యావ్యవస్థ బాగుపడాలని విద్యాసంస్థలను స్థాపించటం జరిగిందన్నారు. రాష్ట్రంలోని నిరుద్యో గులు ఎదుర్కొంటున్న అన్ని సమస్యల సాధన కోసంకృషిచేసే విధంగా వచ్చే ఎమ్మెల్సీ ఎన్నికల్లో అవకాశం కల్పిం చాలని ఆయన కోరారు. గత 30 సంవత్సరాల నుండి విద్యార్థుల కోసం అనేక రకమైన సేవలు అందిస్తున్నామని ఆయన అన్నారు. నిరుద్యోగ సమస్య తీరేలా వృత్తి నైపుణ్యశిక్షణ ఇచ్చేలా కార్యక్రమాని ్న ఏర్పాటు చేస్తామన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించిన తరువాత నిరుద్యోగుల కోసం కరీంనగర్, నిజామాబాద్, మెదక్ కేం ద్రాల్లో ఆన్‌లైన్ కోచింగ్ ఏర్పాటు చేసి అన్ని వర్గాల విద్యార్థులకు న్యాయం చేస్తామని ఆయన అన్నారు. అదేవిధంగా తెలంగానలో ప్రైవేట్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిస్తానని వారికోసం నిరతరం కృషిచేస్తామని ఆయన అన్నారు. మోడల్‌స్కూల్ ఉపాధ్యాయులు వివిధ రంగాల్లో పనిచేస్తున్నటువంటి గెస్టు ఫ్యాకల్టీ సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు. ఇటీవలి కాలంలో నియామాకమైన ఉద్యోగులు కోరుతున్న టువంటి ఓపిఎస్ పథకానికి కార్యచరణ రూపొందించేలా కృషిచేస్తానని ఆయన తెలిపారు. ప్రైవేట్ విద్యార్థుల బకాయిలు ప్రభుత్వం నుండి సకాలంలో విడుదలైయ్యేలా ప్రయత్నిస్తామని ఆయన అన్నారు. పూరి ్తగా సేవచేయాలనే పట్టుదలతోనే ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నానని రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆశీర్వదించాలని ఆయన కోరారు.

## సైబర్ నేరాల నివారణపై గోడప్రతి విడుదల

జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :



సరైన అవగాహనే సైబర్ నేరాలకు నివారణ అనే అంశంపైన రూపొందించిన పోస్టర్లను స్థానిక అడ్వకేట్,మాజీ కౌన్సిలర్ రేపల్లె హరికృష్ణ ఆధ్వర్యంలో ప్రముఖ వైద్యులు డా.పి.చక్రదర్ చేతుల మీదుగా విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా డా.చక్రదర్ మాట్లాడుతూ ఆన్‌లైన్‌లో ఎవరినీ గుడ్డిగా నమ్మి,మోసగాళ్ల వలలో పడకూడదని,అలాగే ఈ మద్య వాట్సాప్‌లలో గ్రూప్‌లు క్రియేట్ చేసి ఎపికె ఫైల్స్ పంపి ఇన్స్టాల్ చేసుకొని తక్కువ పెట్టుబడితో ఎక్కుల లాభాలంటూ మాయ చేస్తున్నారు.ఇలాంటి ఎపికె ఫైల్స్ ఇన్స్టాల్ చేసుకుంటే మొబైల్ వారి కంట్రోల్ లోకిపోతుంది.కాబట్టి ఇటువంటి ఎపికె ఫైల్స్ ముట్టుకోవడం ఉత్తమమని, మరీ ముఖ్యంగా గుర్తుతెలియని వ్యక్తులకు ఫోన్లు మాట్లాడేందుకు ఇవ్వకూడదని,ఒకవేళ ఇవ్వాల్సి వస్తే సోషల్ మీడియా పేమెంట్ అప్స్‌కు లింక్ లేని నెంబర్ నుండి మాట్లాడుకునేలా చూడాలని డా.చక్రదర్ తెలిపారు.సమాజంలో ఎన్నో రకాల సైబర్ నేరాలు జరుగుతున్నాయి. ఇటువంటి నేరాలకు గురి కాకూడదంటే అవగాహన ఒక్కటే పరిష్కారం.నేరం జరిగిన తర్వాత 1930కి లేదా సంబంధి వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల సైబర్ వారియర్స్ గ్రూప్ అడ్మిన్ కందుకూరి స్వామి,జగిత్యాల మీనాక్షి హాస్పిటల్ స్టాఫ్ పాల్గొన్నారు.

## డీఎస్సి నియమకాల అవకతవకలపై కలెక్టర్‌కు ఫిర్యాదు

**నల్లబెల్లి, అక్టోబర్ 9, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఉపాధ్యాయుల భర్తీ నిమిత్తం ఇటీవల డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయుల నియామకాలను చేపట్టింది. ఇందులో అర్హత ఉండి తనకున్న ర్యాంకు కంటే తక్కవ ర్యాంకు ఉన్న వ్యక్తులకు నియామక పత్రాన్ని ఇచ్చి తనకు అన్యాయం జరిగిందని పేర్కొంటూ మండల కేంద్రానికి చెందిన బాధితుడు ముత్యాల రాజేందర్ డీఎస్సీ నియామక అవకతవకలపై వరంగల్ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం ద్వారా ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ నియామకాల్లో అన్ని జిల్లాల్లో ప్రభుత్వం సూచించిన శాఖ సూచించిన పద్దతిలో నియమకాలు జరుగతా దానికి విరుద్దగా వరంగల్ జిల్లాలో డీఎస్సీ ఉపాధ్యాయుల నియామకాలు కౌన్సిలింగన ద్వారా జరిగాయని ఆయన వాపోయారు. అన్ని అర్హతలు ఉండి చేతికి అందిన ఉద్యోగాన్ని సంబంధిత అధికారుల నిర్లక్ష్యంతో తనకు రాకుండా తనకంటే తక్కువ ర్యాంకు ఉన్న వ్యక్తులకు ఉద్యోగ నియామక పత్రాన్ని అందించడంలో ఆంతర్యం ఏమిటని ఆయన సూటి ప్రశ్న వేశారు. తక్కువ ర్యాంకు వచ్చిన వ్యక్తులకు నియామక పత్రాన్ని ఇచ్చి అర్హత ఉండి అన్ని అనుకూలంగా ఉన్నప్పటికి నియమక పత్రాన్ని తనకు అందించక పోవడంలో ఆంతర్యం ఏమిటని ఆయన పేర్కొన్నారు.

## ఉమ్మడి మేడిపల్లి మండలాల్లోని దుర్గామాతలను దర్శించుకున్న ప్రభుత్వ విప్

భీమారం,ప్రభాతవార్త :



దేవి నవరాత్రుల సందర్భంగా బుధవారం రోజున మేడిపల్లి మండలంలోని దమ్మన్నపేట గ్రామంలో నవదుర్గా సేవా సమితి,భీమారం మండలం గోవిందారం గ్రామంలోని కనకదుర్గా ఉత్సవ సమితి వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దుర్గా శరన్నవరాత్రుల ఉత్సవాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.మొదటగా దమ్మన్నపేట గ్రామంలో అమ్మవారిని దర్శించుకొని అనంతరం అమ్మవారి సమక్షంలో గ్రామంలోని చిన్నారులకు ప్రభుత్వ విప్ అక్షరాభ్యాసం చేయించారు.అనంతరం నవదుర్గా సేవా సమితి వారు అర్చకులు ప్రభుత్వ విప్‌కు అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేసి శాలువాతో సత్కరించారు.అనంతరం భీమారం మండలం గోవిందారం గ్రామంలో కనకదుర్గా ఉత్సవ సమితి వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దుర్గ శరన్నవరాత్రుల ఉత్సవాల్లో పాల్గొన్నారు.అనంతరం ప్రభుత్వ విప్ మాట్లాడుతూ అమ్మవారి దివ్య ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని,తెలంగాణ రాష్ట్రంతో పాటు వేములవాడ నియోజకవర్గం సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు.ప్రభుత్వ విప్ వెంట కాంగ్రెస్‌పార్టీ భీమారం,మేడిపల్లి మండల అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్‌రెడ్డి,ఏనుగు రమేష్‌రెడ్డి,తదితర కాంగ్రెస్‌నాయకులు పాల్గొన్నారు.

## కొత్తపేట రామాలయంలో దేవి నవరాత్రుల పూజలు

ఎండపల్లి,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం కొత్తపేట గ్రామంలోని రామాలయంలో దేవి శరన్నవరాత్రుల సందర్భంగా అన్నదాన కార్యక్రమాలు రామాలయ కమిటీ అధ్యక్షులు ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు .ముఖ్య అతిథిగా ధర్మపురి నియోజకవర్గ ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు,గ్రామ అధ్యక్షుడు ఉరాల శ్రావణ్‌రెడ్డి,శాలువాతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.



# మంథని వార్త



## మంత్రి శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు లబ్దిదారుల ఇంటివద్దనే చెక్కుల పంపిణీ

మంథని – ప్రభాతవార్త



మంథని డివిజన్‌లోని వివిధ మండలాలకు సంబంధించిన కళ్యాణలక్ష్మి, సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను లబ్దిదారుల ఇంటివద్దకే వెళ్లి అందించారు. మంత్రి శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు మంత్రి వ్యక్తిగత సహాయకుడు ఆకుల చంద్రశేఖర్ అందిచారు. మంథని, ముత్తారం మండలాలకు చెందిన లబ్దిదారులకు అందించారు. మంథని మండలంలో గంగాపురి, శ్రీరాంనగర్, మంథని, పోచమ్మవాడ, ఎక్లాస్‌పూర్, పుట్టపాక, బెస్తెపల్లి, చిల్లపల్లి, గోపాల్‌పూర్, విలోచవరం, చిన్నఓదాల, స్వర్ణపల్లి, గద్దలపల్లి, అక్కెపల్లి, అడవిసోమన్‌పల్లి, కన్నాల, కాకర్లపల్లి, ఖానాపూర్, రచ్చపల్లి, ఆరెంద, పోతారం, గ్రామాల్లో కళ్యాణలక్ష్మి, సిఎంఆర్‌ఎప్ చెక్కులు 52 అందించారు. అదేవిధంగా ముత్తారం మండలంలో మచ్చుపేట, ముత్తారం, హరిపురం, పారుపల్లి, కేశనపల్లి, అడవిశ్రీరాంపూర్, పోతారం, ఓడేడ్, లక్కారం, ఖమ్మంపల్లి, మైదంబండ, రామకృష్ణాపూర్, సీతంపేట గ్రామాల్లో 41 మంది లబ్దిదారులకు చెక్కులు,అందించినట్లు మంత్రి వ్యక్తిగత సహాయకుడు చంద్రశేఖర్ తెలిపారు.

## ఆత్మీయుల కుటుంబాలను పరామర్శించిన జెడ్పి తొలి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :



జగిత్యాల మండలం రూరల్ గ్రామం లక్ష్మీపూర్‌కి చెందిన పన్నాల శ్రీనివాస్‌రెడ్డి మానుక గంగన్న,వెల్మ లక్ష్మినర్సయ్య ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది.అనంతరం అదే గ్రామానికి చెందిన కొత్తూరి రాజలింగయ్య బైక్ ప్రమాదంలో తన కుడి కాలును కోల్పోగా వారి ఇంటి వద్ద కలిసి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఇటీవల నర్సింగాపూర్ గ్రామానికి చెందిన గడ్డం మల్లయ్య మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అనంతరం గ్రామానికి చెందిన ఎల్లవ్వకు ఇన్ఫెక్షన్ కారణంగా కాలిని తీసివేయగా ఇంటి వద్ద వారిని పరామర్శించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రూరల్ మండల సమన్వయ కమిటీ సభ్యులు పడిగేల గంగారెడ్డి,లక్ష్మణ్ మున్నూరుకాపు సంఘం జిల్లా అధ్యక్షుడు వొడ్నాల రాజశేఖర్,మాజీ ఎంపిటిసి సురేంధర్‌రెడ్డి,రూరల్ మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు జావిద్ లక్ష్మీపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు నగేష్‌గౌడ్,నర్సింగాపూర్ మాజీ సర్పంచ్ గడ్డం సరోజన,మల్లారెడ్డి,నాయకులు చంద్రారెడ్డి,తిరుపతి,నరేష్,అనిల్,లక్ష్మణ్,పులి మల్లేశంగౌడ్,రూరల్,అర్బన్ మండలాల యూత్ కో ఆర్డినేటర్ హరీష్,రూరల్ మండల యూత్ ప్రధాన కార్యదర్శి బాలె చందు,గంగారెడ్డి,సోహెల్ తదితరులు ఉన్నారు.

# చీరలు పంపిణీ అభినందనీయం : బ్లాక్ కాంగ్రెస్

## వరధ బాధిత గ్రామంలో మహిళలకు చీరెల పంపిణీ

నెల్లికుదురు,అక్టోబర్ 9,ప్రభాతవార్త

మహిళలకు ఇష్టమైన పండుగ బతుకమ్మ పండుగను పురస్కరించుకుని వరద ముంపుకు గురైన రావిరాల గ్రామ మహిళలకు ఉచితంగా చీరెల పంపిణీ చేయడం అభినందనీయమని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదెళ్ళ యాదవరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని రావిరాల గ్రామంలో 220మంది మహిళలకు మండలంలోని మధనతుర్తి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ వలబోజు వెంకటేశ్వర్లు, రాజసులోచనలు గొప్ప మనస్సుతో అందచేసిన ఖరీదైన చీరెలను అందచేయగా, బ్లాక్ కాంగ్రెస్



అధ్యక్షులు ఎదెళ్ళ యాదవరెడ్డి చేతుల మీదుగా పలువురు నాయకులతో కలిసి అందచేశారు. ఈ సందర్బంగా పలువురు మహిళలు మాట్లాడుతూ... ఈ రోజు పంపిణీ చేసిన చీరెలు ఖరీదైనవని, సద్దుల బతుకమ్మ పండుగను పూట మహిళలు కట్టుకోవడానికి అనువుగా వివిద డిజైన్లతో కూడి ఉన్నాయని, మాకు చీరెలు అందచేయడం పట్ల దంపతులకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, నాయకులు పట్నశెట్టి నాగరాజు, దేశబోయిన ముత్యాలు, జిలుకర యాలాద్రి, పిట్టల మురళి, మట్ట వెంకటరెడ్డి, తోట యాకయ్య ,మౌలాన, బండపల్లి కృష్ణ, ఇసంపల్లి వెంకటేష్, కత్తుల క్రిష్ణ, నిదానంపల్లి ప్రవీణ్, రాము, రత్నపురం యాకయ్య, పెరుమాండ్ల జగన్, పయ్యావుల బిక్షం, జనార్ధన్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

# చెట్లకొమ్మల తొలగింపు విద్యుత్ సరఫరా

నెల్లికుదురు, అక్టోబర్ 9, ప్రభాతవార్త



మండలంలోని రామన్నగూడెం గ్రామం నుండి కాచికల్ పొయ్యే రొడ్డు పక్కగా ఉన్న దుర్గమ్మ గుడికి విద్యుత్ సరఫరా అవుతున్న విద్యుత్‌లైన్‌పై చెట్ల కొమ్మలు తెగిపడటంతో విద్యుత్‌ను నిలిపివేశారు. కానీ బుధవారం గ్రామానికి చెందిన యువజన సంఘం సభ్యులు, సూర సందీప్, విద్యుత్ లైన్‌మెన్ చలమయ్య, ఎస్ఎల్ఐ పెద్దాపురంలతో కలిసి హుటాహుటినా చెట్ల కొమ్మలను తొలగించి దుర్గమ్మగుడికి విద్యుత్‌ను సరఫరా చేయడంతో దేవాలయం ప్రాంగణంలో చీకటి తొలగి విద్యుత్ కాంతులు నెలకొన్నాయి.

# సమస్యల పరిష్కారమే పిఆర్‌టియు లక్ష్యం

నర్సింహులపేట, అక్టోబర్ 9, ప్రభాతవార్త



ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే పిఆర్‌టియు లక్ష్యమని అసంఘం మండల అధ్యక్షులు ఎర్ర పూర్ణచందర్ అన్నారు. ఈ సందర్బంగా విలేకరులతో మాట్లాడుతూ.... ఈ నెల 7,8 తేదీల్లో పిఆర్‌టియు టిఎస్ 35వ రాష్ట్ర కౌన్సిల్ ఎన్నికల్లో మండలం నుండి ఏడుగురు ఉపాధ్యాయులకు రాష్ట్ర కార్యవర్గంలో మండలానికి చెందిన కె శ్రీనివాస్‌రెడ్డి, చంద్రమౌళి, శ్యాం సుందర్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, ఎర్ర పూర్ణచందర్, పూర్ణ చందర్, ఈదర్ రెడ్డిలకు రాష్ట్ర అసోసియేట్ కమిటీలో చోటు దక్కినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కొండం సంజీవ, వెంకటరెడ్డి, వీరెందర్, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అనుచిత వ్యాక్యలు చేయడం సరికాదు

గార్ల, అక్టోబర్9 ప్రభాతవార్త:



ఇతర మతస్తుల ఆరాధ్య దైవాలపై అనుచిత వ్యాక్యలు చేయడం సరికాదని గార్ల జమామసీదు కమిటి అన్నారు. అనుచిత వ్యాక్యలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని కోరుతు మసీదు కమిటి సభ్యుల ఆద్వర్యంలో బుధవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈసందర్బంగా మసీదు కమిటి సభ్యులు మాట్లాడుతు ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని ముస్లీంల ఆరాధ్య దైవమైన మహ్మద్ సల్లల్లాహు సల్లంపై నరసింహ సరస్వతి స్వామిజీ ముస్లీంల మనోభావాలను కించపరిచే విధంగా అనుచిత వ్యాక్యలు చేయడంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో గార్ల జమామసీదు కమిటి అధ్యక్షులు మహ్మద్ షఫియుద్దిన్, ప్రధాన కార్యదర్శి షేక్ బుడాన్, సభ్యులు మహ్మద్‌అక్తర్, షేక్ యాకూబ్‌జాని, మమ్మద్ హైమద్, మహ్మద్ ఖదీర్, షేక్ యాకూబ్‌పాష, షేక్ అబ్దుల్, షమీ, షేకన మదార్, షేక్ మౌలానా, యాసిన్, తదితరులున్నారు.

# మాస్క్‌తో కోతులు బేజారు

చిన్నగూడూరు, అక్టోబర్ 9, ప్రభాతవార్త



మండలంలోని ఉగ్గంపలి గ్రామంలో కోతుల బెడదతో పంటపొలాలను కాపాడుకోలేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో ఏం చేయాలో పాలుపోక వినూత్న రీతిలో ఆలోచించారు. కోతులు భయపడే కొండెంగ మాస్క్‌ను ధరించడంతో కోతులు పరుగందుకున్నాయి. కోతులు పంటపొలాలను ధ్వంసం చేస్తూ తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న నేపథ్యంలో వినూత్నమైన ఆకారం కలిగిన మాస్క్‌ను ధరించి కోతల బెడద నుండి రైతులు తమ పంటలను కాపాడుకుంటున్నారు. ఈ ఆకారం చూపర్లను ఆకర్షించింది.

# వరిపంటకు సిఫారస్ లేని బయోమందులు వాడరాదు

గార్ల, అక్టోబర్9 ప్రభాతవార్త:



సింథటిక్ పైరిథ్రాయిడ్, సిఫారస్ చేయని మందులు వరిపంటలకు వాడరాదని, దీని వలన దోమ ఉధృతి అధికమయ్యే అవకాశాలు మెండుగా ఉంటాయని వ్యవసాయ అధికారుల సలహా, సూచనల మేరకు మందులు పిచకారి చేయాలని మండల వ్యవసాయ అధికారి కావటి రామారావు రైతులకు సూచించారు. బుధవారం మండల పరిధి మద్దివంచ గ్రామంలోని వరిపంటలను క్షేత్రస్థాయిలో సందర్శించి తెగుళ్ళ నివారణకు రైతులకు పలు సూచనలు, సలహాలు చేశారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు వరిపైరులో ఆకుముడత, కాండం తొలిచే పురుగు ఆశించిందని చిరుపొట్టదశలోనే నివారణ చేపట్టాలన్నారు. కార్టాప్‌హైడ్రోక్లోరైడ్ 50ఎస్పి 400గ్రా ఎకరాకు, లేదాక్లోరాంట్రానిలిప్రోల్ 60మి.లీ పిచకారి చేయాలని సూచించారు. సుడిదోమ నివారణకు డైనోటెఫ్యూరాన్ 80గ్రా., లేదా పైమెట్రోజైమ్ 120గ్రా., లేదాట్రైఫ్లుమెజోఫైరిమ్98మి.లీ ఎకరాకు మొక్కల మొదళ్ళు తడిసేలా పిచకారి చేయాలని పెర్కొన్నారు. అగ్గితెగుళ్ళ నివారణకు ఐసోప్రోథయోలిన్ 320మి.లీ, లేదాఅజాక్సీస్టోబిన్, ట్రైసైక్లజోల్ మిశ్రమ మందును200మి.లీ పిచకారి చేసుకుంటే తెగుళ్ళ నివారణ జరుగుతుందన్నారు. వ్యవసాయ అధికారుల లసహా, సూచనల మేరకు బయోమందులను వాడాలని సూచించారు. మండల వ్యవసాయ విస్తరణ అధికారులు మేఘన, రైతులు బాదావత్‌రవి, తదితరులున్నారు.

# శ్రీదుర్గాదేవి అమ్మవారి మండపం వద్ద మహాఅన్నప్రసాద వితరణ

గార్ల, అక్టోబర్9 ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని ఏవిఆర్ ఫంక్షన్‌హాల్ సమీపంలోని దుర్గాభవాని భక్తబృందం ఆద్వర్యంలో నిర్వహిస్తున్న దేవి అమ్మవారి మండపం వద్ద బుధవారం మహాఅన్నప్రసాదం వితరణం నిర్వహించారు. శ్రీదుర్గాదేవి శరన్నవరాత్రుల మహోత్స వాలలో భాగంగా మండలంలో, మండల కేంద్రంలోని శ్రీదుర్గాదేవి అమమవారి మండపాల వద్ద వేదపండితులు, అమ్మవారి దీక్షాధారణ స్వాములు అమ్మవారికి పసుపు, కుంకుమలు, సమర్పించి పూలమాలలతో ఘనంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించగా 7వ రోజైనా ఆశ్వీయుజ శుద్ద సప్తమి బుధవారంన దేవిఅమ్మవారు భక్తులకు శ్రీలలితాత్రిపుర సుందరీదేవి అవతారంలో దర్శనమిచ్చారు. మండలకేంద్రంలోని శివాలయం వీధిలోని ఏవిఆర్ ఫంక్షన్‌హాల్ వద్ద శ్రీదుర్గాదేవి అమ్మవారి విగ్రహంకు అమ్మవారి మాలధారణ స్వాములు, వేదపండితులు చల్లా శ్రీరామశాస్త్రీ, కాండూరి లక్ష్మీనారాయణ చారీలు వేదపండితులు పూలమాలలతో ఘనంగా అలంకరించి అష్టోత్తర, సహస్రనామార్చన, అభిషేకాలు, నిష్టగా భక్తి శ్రద్దలతో ప్రత్యేకపూజలు నిర్వహించడం జరిగింది. అనంతరం మహాఅన్నప్రసాదం నిర్వహించగా భక్తులు అత్యధిక సంఖ్యలో అన్నప్రసాదాన్ని సద్వినియోగం చేసుకున్నారు. సాయంత్రం అమ్మవారికి అభిషేకాలు, లలిత సహస్రనామార్చన కుంకుమార్చన తదితర పూజలతో కన్నుల పండుగగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టి మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు, సామా, గోపాల్, ఆయా మండపాల కమిటిసభ్యులు, అమ్మవారి మాలధారణ స్వాములు, భక్తులు, మహిళలు, అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# ఫర్టిలైజర్‌షాపుల తనిఖీ



దంతాలపల్లి, అక్టోబర్ 9, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ షాపులను జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల బుధవారం తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో బాగంగా ప్రతి డీలర్ స్టాక్‌బోర్డు విధిగా నమోదు చేయాలని, రైతులకు విక్రయించిన ప్రతి ఎరువుకు రశీదు ఇవ్వాలని, ఈ పాస్ మిషన్ల ద్వారానే ఎరువులను విక్రయించాలని షాపుల నిర్వాహకులకు సూచనలు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎంఏఓ, ఏఈఓలు, ఫర్టిలైజర్ అసోసియేషన్ అధ్యక్షులు చిలసాని రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతు యువతి మృతి

దుగ్గొండి, అక్టోబర్ 9, ప్రభాతవార్త

చికిత్స పొందుతూ యువతి మృతిచెందిన సంఘటన మండలంలోని గోపాలపురం గ్రామంలో బుదవారం జరిగింది. దుగ్గొండి ఎస్ఐ నీలోజు వెంకటేశ్వర్లు కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గోపాలపురం గ్రామానికి చెందిన నలగాని శ్రీవల్లి(17) కస్తూర్బా పాఠశాలలో ఇంటర్మీడియట్ చదువుతోంది. గత కొంత కాలంగా కిడ్నీ సమస్యతో బాదపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందిన నయం కాలేదన్నారు. మంగళవారం మధ్యాహ్నం ఇంట్లో ఉండగా కిడ్నీ నొప్పి భరించలేక గడ్డిమందు తాగింది. వెంటనే చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజిఎంకు తరళించగా చికిత్స పొందుతూ మృతిచెందిందన్నారు. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు శవపంచనామ జరిపి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# దుర్గామాత ఆవరణలో అన్నధానం

నర్సింహులపేట, అక్టోబర్ 9, ప్రభాతవార్త

అన్ని ధానాలలోకన్నా అన్నధానం గొప్పదని స్థానిక ఎస్సై సతీష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో ఏర్పాటు చేసిన దుర్గామాత ఆవరణలో అన్నధాన కార్యక్రమానికి ఎస్సై హాజరై ప్రత్యేక పూజలను నిర్వహించిన అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అన్నదానం కార్యక్రమాన్ని అందచేసిన భక్తులను అభినందించారు.

# రోగులకు మరింత మెరుగైన వైద్యసేవలు అందించాలి

## - డిఎంఅండ్‌హెచ్‌వోను ఆదేశించిన మంత్రి శ్రీధర్‌బాబు



**మంథని - ప్రభాతవార్త:** ప్రకృతి సీజన్ మార్పుతో ప్రబలుతున్న అంటువ్యాదులు, సీజనల్ జ్వరాల బారిన పడినవారికి ఏర్పడుతున్న సమస్య పరిష్కారం కోసం వారికి అత్యుత్తమ వైద్య సేవలు అందించే విధంగా సత్వర చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి జిల్లా డిఎం అండ్ హెచ్‌వో డాక్టర్ ప్రమోద్‌కుమార్‌ను రాష్ట్ర ఐటీ పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబు ఆదేశించారు. బుధవారం ఆయనకు మంత్రి ఫోన్‌చేసి జిల్లాలోని వైద పరిస్థితి బాధితులకు అందుతున్న వైద్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఇటీవలి బారీ వర్షాలకు దోమలు విపరీతంగా పెరిగాయని వాటి నిర్మూలనకు యాంటి లార్వల్ కార్యక్రమాలు ప్రతి గ్రామంలో, మున్సిపాలిటిల పరిధిలో చేపట్టాలని ఆయన ఆదేశించారు. జిల్లాలో జ్వరపీడితులు ఇతర వైరల్‌వ్యాదులు సోకిన వారిని గుర్తించి మ్యాపింగ్ చేయాలని శ్రీధర్‌బాబు ఆదేశించారు. ప్రజలు ప్రైవేట్‌ఆసుపత్రులకు వెళ్లకుండా ప్రభుత్వ ఆసుపత్రులను ఉత్తమ చికిత్స కేంద్రాలుగా తీర్చిదిద్దాలన్నారు. 200 పడకలున్నా సింగరేణి ఇన్సిస్టూట్ ఆఫ్ మెడికల్ సైన్‌స్సెన్‌లో అని స్పెషాలిటి వైద్యులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. మంథనిలో 50 పడకల ఆసుపత్రిలో సిబ్బంది కొరత లేకుండా ఖాళీలన్ని భర్తీ చేయాలని ఆదేశించారు. మందుల లభ్యత సక్రమంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని 70 ప్రభుత్వ హస్టళ్లను వైద్య బృందాలు సందర్శించి జ్వరపీడితులను హస్పటల్‌కు తరలించాలని ఆదేశించారు. శీతాకాలం మొదలైన వర్షాలుకురుస్తున్నందున వైరల్ వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉందని అందుకోసం గ్రామాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహించి రోగుల వద్దకే వైద్యసేవలు అందేలా జిల్లాలో 18, 104 సంచార వైద్యశాలల వాహనాలు అన్ని తిరిగేలా సమన్వయం

# మహిళా ఉద్యోగలకు స్కూటీలను పంపిణీ చేసిన కలెక్టర్

**మంథని - ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లాలో మహిళా శిశు సంక్షేమ శాఖలో పనిచేస్తు మహిళా ఉద్యోగులతో పాటు అనుబంధ శాఖ ఉద్యోగులకు ప్రభుత్వం స్కూటీలను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష బుధవారం అందజేశారు. జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మహిళా ఉద్యోగులకు అందించారు. మహిళా ఉద్యోగులు విధి నిర్వాహనలో ఏలాంటి ఇబ్బందులు ఎదుర్కొనకూడదని బావించిన జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్దతో మార్జిన్ డబ్బులు రూ,20వేలు ప్రభుత్వ పరంగా చెల్లించగా మిగిలిన డబ్బులు ఉద్యోగులు ఈఎంఐ పద్దతిన చెల్లించే విధంగా ఏర్పాట్లు చేశారు. జిల్లా వ్యాప్తంగా 34 స్కూటీలను కలెక్టర్ కార్యాలయంలో అందజేశారు. స్కూటీలను తీసుకున్న వారిలో చైల్డ్‌లైన్ 1098శాఖకు 2స్కూటీలు, సిడబ్ల్యుసి శాఖలో 1, డిసిపియు శాఖకు 2, డిహెచ్‌ఈడబ్ల్యు శాఖలో 2, డిడబ్ల్యు ఆఫీస్‌లో 3, ఐసిడిఎస్ మంథని ప్రాజెక్టు కార్యాలయం లో 8, ఐసిడిఎస్ రామగుండం ప్రాజెక్టు పరిధిలో 5, ఐసిడిఎస్ పెద్దపల్లి ప్రాజెక్టు పరిధిలో 5, ఎండివో ఈజిఎస్‌లో 1, సఖీ వన్‌స్టాప్ సెంటర్ 1 తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్ అరుణశ్రీతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.



# నిర్లక్ష్యం ఎవరిది ?
# ప్రాణాలకు రక్షణ ఎవరు ?

## మోడల్ స్కూల్ బస్సుకు విద్యుత్ తీగలతో ప్రమాదం

## ఇది మా పరిధి కాదు అని ఆర్అండ్‌బీ, విద్యుత్ శాఖలు

చిగురుమామిడి, ప్రభాతవార్త

రోడ్డుకు అతి కిందకు ఉన్న విద్యుత్ తీగలతో మోడల్ స్కూల్‌కు నిత్యం బస్‌లో వెళ్ళే విద్యార్థులు, తల్లిదండ్రులు భయపడుతున్నారు. చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామం నుండి ఇందుర్తికి వెళ్ళే ప్రధాన రహదారిపై ఇటీవల తారు వేశారు. తారు వేసే క్రమంలో రోడ్డుకు మధ్యలో ఉండే విద్యుత్ స్థంబాలు, కిందకు వేళాడుతున్న విద్యుత్ వైర్లు గానీ, అడ్డుగా వచ్చే చెట్లు గానీ ఆయా శాఖల అధికారులు, సిబ్బంది చూసుకొని సరిచేసుకోవాలి. కానీ ఈ రోడ్డుపై తారు వేశారు, ప్రజా సమస్యలను మాత్రం గాలికి వదిలి వేశారు. చూడండి పై చిత్రంలో విద్యుత్ వైర్లు ఎంత కిందకు ఉన్నాయో అని గ్రామస్థులు ప్రభాతవార్త ద్వారా చూపిస్తున్నారు. తారు వేసే క్రమంలో రోడ్డును వీలైనంత ఎత్తు వరకు సరిచేసి తారు వేస్తారు. అలా ఎత్తు పెరగడంతో విద్యుత్ తీగలు కిందకు వచ్చాయి. ఫలితంగా ఇదే రోడ్డుపై వెళ్ళే అతి చిన్న వాహనాలకు విత్యుత్ వైర్లు పైన తగులుతాయో ఏమో అని జంకుతున్నారు. నిత్యం ఇదే దారి గుండ మోడల్ స్కూల్‌కు విద్యార్థులను తరలించే ఆర్‌టీసీ బస్సుకు విద్యుత్ తీగలు కచ్చితంగా తగులుతాయని విద్యార్థుల తల్లిదండ్రులు భయపడుతున్నారు. కాబట్టి ఇప్పటికైనా తారు వేసిన ఆర్అండ్‌బీ అధికారులారా, ట్రాన్స్‌కో విద్యుత్ శాఖ అధికారులారా, గ్రామ స్పెషల్ ఆఫీసర్ గారు వెంటనే పొంచి ఉన్న విద్యుత్ తీగల ప్రమాదాన్ని తొలగించాలని లేదంటే జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాధు చేస్తామని నవాబుపేట గ్రామస్థులు హెచ్చరిస్తున్నారు.



# తెలంగాణ సంస్కృతికి ప్రతిబింబం బతుకమ్మ

## జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్, ప్రభాతవార్త:

తెలంగాణ సంస్కృతికి ప్రతిబింబం బతుకమ్మ పండుగ అని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. బుధవారం సాయంత్రం మహాత్మా జ్యోతిబా పూలె మైదానంలో జిల్లా మంత్రాంగం ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. మహిళా అధికారులు, సిబ్బంది తాము రూపొందించిన బతుకమ్మల్ని ఒకచోట చేర్చి ఆట,పాటలతో సందడి చేశారు. అనంతరం మహిళలతో కలిసి జిల్లా కలెక్టర్ బతుకమ్మ పాటలకు ఆడిపాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ బతుకమక్మ ప్రాముఖ్యతను వివరించారు. పూలనే పూజించి వేవతలుగా కొలుస్తున్న ఏకైక ఒప్ప పండుగ బతుకమ్మ అని అన్నారు. మన పండుగ, మన సంస్కృతి ఆడపడుచుల ఔన్నత్యానికి సూచిక అన్నారు. ప్రపంచవ్యాప్తంగాపూలను పూజించి ప్రకృతిని ప్రేమించే ఏకైక పండుగ బతుకమ్మ అని తెలిపారు. అనంతరం బతుకమ్మలను అందంగా ఈర్చిదిద్దిన శాఖలకు బహుమతులు ప్రదానం చేశారు. మహిశాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, మెప్మా, నగరపాలక సంస్థ, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాక, రెవెన్యూ శాఖ, సిపిఓ, జెడ్పి సహా పలు శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బతుకమ్మలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మేయర్ సునీల్ రావు, అడిషనల్ కలెక్టర్లు అక్ష్మి కిరణ్, ప్రఫుల్ దేశాయ్, ఆర్డీఓ మహేశ్వర్, టీఎన్జీఓ నాయకులు, జిల్లా అధికారులు, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.






# బస్సులో హైదరాబాద్ వెళుతున్న డిఎస్సీ అభ్యర్థుల జెండా ఊపి ప్రారంభించిన అదనపు కలెక్టర్ రాంబాబు

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** డిఎస్సీ అభ్యర్థుల నియామకపత్రాలు సమావేశానికి బయలుదేరిన బస్సులను జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు బుధవారం జెండా ఊపి ప్రారంభించారు. హైదరాబాద్‌లో ఎల్‌బి స్టేడియంలో జరుగనున్న ముఖ్యమంత్రి సమావేశానికి జగిత్యాల జిల్లాలో నూతనంగా ఎన్నికైన 269 మంది అభ్యర్థులను డిఎస్‌సి 2024 అభ్యర్థులకు అపాయింట్‌మెంట్ ఆర్డర్‌లను తీసుకునేందుకు 7 ఆర్టీసి బస్సులను జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి జెండా ఊపి ప్రారంభించిన అదనపు కలెక్టర్ రాంబాబు, ఒక్కొక్క బస్‌లో విద్యాశాఖ నుండి ఇద్దరు మండల విద్యాధికారులు ఒక లైసన్ అధికారులు ఒక పోలీస్, వైద్యశాఖ నుండి ఒక అధికారిని బస్సులను వారి వెంట పంపించడం జరిగిందని తెలిపారు. అనంతరం ఎంపికైన అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఫోటోగ్రాఫర్లకు ఫోటోగ్రఫీ,షార్ట్ ఫిలిమ్ పోటీలకు ఆహ్వానం

## జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** శాంతిభద్రతల, సమాజ రక్షణలో తమ ప్రాణాలను సైతం తృణప్రాయంగా పెట్టి, పోరాడి వీరమరణం పొందిన అమర పోలీసుల జ్ఞాపకార్థం అక్టోబర్ 21 నాడు జరుగు పోలీస్ ప్లాగ్‌డే సందర్భంగా పోలీస్ రిలేటెడ్ అంశం మీద పోటోగ్రఫీ, షార్ట్ ఫిలిం తీయడానికి జిల్లాలో ఆసక్తి గల యువతకు ఔత్సహిక ఫోటోగ్రాఫర్లు ముందుకు రావాలని జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా పోలీసుల త్యాగాలు, పోలీస్ విధుల్లో ప్రతిభను తెలిపే విధంగా ఉండే తీసిన 3 ఫోటోలు, తక్కువ నిడివి 3 నిమిషాలు గల షార్ట్ ఫిలిమ్స్ తీసి రాష్ట్రస్థాయి పోటీల కోసం ఈనెల 20వ నాడు సాయంత్రం వరకు మీకు దగ్గరలో ఉన్న పోలీస్‌స్టేషన్‌లో అందజేయాలన్నారు. ఇట్టి షార్ట్ ఫిలిం 3 నిమిషాలు షార్ట్ ఫిలింను సిడిలో లేదా పెన్‌డ్రైవ్‌లో మీ యొక్క పూర్తి వివరాలతో అందజేయాలని అన్నారు. జిల్లాస్థాయిలో సెలెక్ట్ అయిన మూడు షార్ట్ ఫిలింలను స్టేట్ కాంపిటేషన్ గురించి డిజిపి ఆఫీస్ హైదరాబాద్‌కు పంపించడం జరుగుతుందన్నారు.

# ప్రాణాలు పోతున్నా పట్టించుకోరా ....?

## నవాబుపేటలో నిర్లక్ష్యం తాండవిస్తోంది

చిగురుమామిడి, ప్రభాతవార్త

చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామంలో నిర్లక్ష్యం తాండవిస్తోంది. అధికారులు, పచాయితీ కార్యదర్శి, సిబ్బంది పట్టించుకోవడం లేదనడానికి పై చిత్రంలో ఉన్న దృశ్యాలే ఇందుకు కారణం. రోడ్డుకు మధ్యలో ఉన్న మిషన్ భగీరథ గేట్ వాల్ పై కప్పు ఎత్తుగా ఉంచి రోడ్డు వేసిన సమయంలో అలానే ఉంచి వదిలి వేశారని ఫలితంగా రాత్రి సమయాల్లో రోడ్డు ప్రమాదాలు జరగుతున్నాయని వాహనదారులు ప్రభాతవార్తతో అంటున్నారు. సరిగ్గా రోడ్డు ఎత్తు ప్రకారం వాటర్ గేట్‌వాల్ ఎగుడు దిగుడు లేకుండా చూడాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వదిలి వేయడంతో గేట్‌వాల్ ఎత్తు కావడం వలన దాని మీద వాహన దారులు నిత్యం పడి గాయాల బారిన పడుతున్నట్లు స్థానికులు తెలుపుతున్నారు. అధికారులు ఇప్పటికైనా ప్రమాదకరంగా మారిన మిషన్ భగీరథ గేట్ వాల్‌ను సరిచేసి గ్రామస్థుల, వాహనదారుల ప్రాణాలను కాపాడాలని నవాబుపేట గ్రామ ప్రజలు కోరుతున్నారు.

